



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 10 డిసెంబర్ 2025

పేజీలు 15


- సర్జికల్ మెడికల్ విక్రయాల్లో నిబంధనలు తూచ్
- సూర్య నగర్‌లోని ఆ మెడికల్ షాపులో నో బిల్స్, నో జిఎస్టి?
- లబోదిబో మంటున్న పలువురు ఆర్ఎంపి వైద్యులు
- జిల్లాస్థాయి అధికారులు విచారణ చేస్తే మరెన్నో విషయాలు వెలుగులోకి..



# ఫణి ప్రజల ప్రాణాలు హరి

**అనంతపురం, మేజర్ న్యూస్:**

భయం లేదు. ఎవరు ఎలా పోతే తమకేంటి. ప్రజలు చచ్చినా పర్వాలేదు. ఆర్ఎంపీ వైద్యులు గోడు వెళ్ళబోసుకుంటున్న అనుమతులు లేని మందులు సరఫరా. ప్రభుత్వానికి కనీసం జీఎస్టీ చెల్లిద్దామన్న చిత్తశుద్ధి లేదు. అమ్మ కూడనీ మందులు యథేచ్ఛగా విక్రయాలు చేస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన డ్రగ్ శాఖ ఉన్నతాధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పై తారా స్థాయిలో అవినీతి ఆరోపణ దుమారం రేగుతున్నాయి. మెడికల్ సరఫరా వ్యవస్థలో పాటించాల్సిన నిబంధనలను పాతరేసి కేవలం ధనార్జనే ధ్యేయంగా నాటి 30 ఏళ్ల కిందటి ఓ గుమాస్త పలు అడ్డదారులతో రూ, కోట్లకు అధిపతి కావడానికి ప్రోత్సహించిన అధికారులు ఎవరు లాంటి వివరాలను మేజర్ న్యూస్ ఇప్పుడు పాఠకులకు వివరించే ప్రయత్నం ఇలా.. అప్పట్లో చిరు ఉద్యోగి నేడు సర్జికల్ మెడికల్ మాఫియా డాన్ అనంతపురం నగరం నడిబొడ్డున సూర్యా నగర్ 80 ఫీట్ రోడ్డు, సత్య సాయి కాంప్లెక్స్, శ్రీ పణి సాయి మెడికల్ అండ్ సర్జికల్ ఏజెన్సీ ఒకటి ఉంది. ఈ మెడికల్ ఏజెన్సీ గురించి జిల్లా వ్యాప్తంగా ఎందరో ప్రజలకు తెలిసిన విషయాలే ఇవి. అయితే ఈ మెడికల్ ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా విక్రయించకూడని పలు మందులను ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇస్తూ ఉండడమే ఇక్కడి ప్రత్యేకత. దీని వ్యవస్థాపకుడు అప్పట్లో ఒక చిరు గుమాస్తా, అలాంటి వ్యక్తి ఇప్పుడు రూ.కోట్లు టర్న్ ఓవర్ చేస్తూ ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### కాసులతో కళ్ళు మూసుకున్న డ్రగ్స్ శాఖ

సర్జికల్ వ్యాపారంలో పారదర్శకత అవసరం అన్నది అక్షర సత్యం. ఆర్ఎంపీ వైద్యు లు కూడా ఇదే వాదనను బలపరుస్తున్నారు. "పర్మిషన్ లెటర్ లేకపోయినా ఎవరేమడిగినా మందులను కేవలం స్వలాభంతో ఆ మెడికల్ ఏజెన్సీలో ఇస్తున్నారని తెలుస్తుంది. "సర్జికల్ షాపుల్లో రసీదు తప్పనిసరి. కానీ ఎవరైనా వెళ్లినా ఒక చిన్న పేపర్ కూడా ఇవ్వకుండా మందులు ఇస్తున్నారన్న బహిరంగ విమర్శలు ఉన్నాయి. మెడికల్ నిబంధన మేరకు సర్జికల్ వస్తువులు, మెడికల్ పరికరాలు, కొన్ని రకాల మందులు బిల్ లేకుండా విక్రయించడం నిషేధం అలాంటిది మన ఫణి సాయి సర్జికల్ షాప్‌పై కొందరు"జీఎస్టీ బిల్లులు ఇవ్వడం లేదని" "రోజువారీ భారీ అమ్మకాలు ఉన్నట్లు కనిపిస్తున్నా "ఆదాయంపై క్లారిటీ లేదనట్టుగా వారికి వారే సృష్టిస్తున్నారని తెలుస్తోంది.

02



## బయన్నపేటలో.. గ్రానైట్ కల్లోలం..!

### శ్రమజీవుల కడుపుకొట్టి.. పెద్దోళ్లకు కట్టబెట్టి..!
### -రోడ్డునపడ్డ 150 కుటుంబాలు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** బ్రతకడానికి ఆ కొండ తప్ప ఒక్క సెంటు భూములేని నిరాశ్రయులు.., కూటికోసం కోటి కష్టాలు అన్నట్లు 40 ఏళ్లుగా అదే కొండలో రాళ్లు కొట్టి కష్టం చేసుకుని జీవిస్తున్న బయన్నపేట వాసులకు..... పెద్ద కష్టం వచ్చి పడింది. ప్రజా ప్రతినిధులకు చెప్పుకున్న ఉపయోగం లేకపోయింది. కార్పొరేట్ గ్రానైట్ నిర్వాహకుల ఘనకార్యంతో దాదాపు 150 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వివరాలకెళితే మండల పరిధిలోని బయన్నపేటలో దాదాపు అందరూ రాళ్లు కొట్టుకుని జీవనం సాగించేవారే. కొత్తగా వచ్చిన కార్పొరేట్ గ్రానైట్ వ్యాపారి అందర్నీ మచ్చికగా చేసుకుని గ్రానైట్ వ్యాపారం సాగిస్తూ కోట్లు కొల్లగొడుతున్నాడు. వాటి నుంచి వచ్చిన వేస్ట్ రాళ్ల ముక్కలను మీరే అందరూ అందరూ కలిసి కంకర గా మలుచుకొని జీవనం మందులాగే సాగించండి అంటూ మభ్య పెట్టాడు. కొద్దిరోజులుగా సాగినవి వ్యవహారం కొండ వైపుకు రావద్దండి మీరు అంటూ మాటల దాడి చేశాడు. గ్రానైట్ తీసిన తర్వాత వేస్ట్ పదార్థాన్ని సైతం గతంలో ఒక ట్రాక్టర్ కు 300 గ్రానైట్ వ్యాపారికి చెల్లించేవాళ్ళు . అయితే ఇప్పుడు కరాకండిగా మీరు నా కొండ వైపు కన్నెత్తి చూడొద్దని అంటూ ఆ వ్యాపారిహుకం జారీ చేశాడు. స్థానిక వనరుల సైతం కార్పొరేట్ గ్రానైట్ వ్యాపారులు దోచుకుపోతుంటే... స్థానికులకు చెందాల్సిన ప్రకృతి సంపదను కూడా వాళ్లు కకావికలం చేస్తున్నారు. సీన్ కట్ చేస్తే నేను అధికార పార్టీకి చెందిన వాడిని మీ పైనే కేసు పెడతా అంటూ పోలీస్ స్టేషన్లో గ్రానైట్ వ్యాపారి ఫిర్యాదు చేశాడు. లీజుకు సంబంధించిన పత్రాలను తీసుకురమ్మని సీఐ పుల్లయ్య ఆదేశించారు. అయితే గ్రానైట్ వ్యాపారి ప్రస్తుతం నేను అందుబాటులో లేను అంటూ కాలయాపన చేశాడు. అసలు ఆ గ్రానైట్ వ్యాపారికి లీజు పర్మిషన్ లేదంటు ఆరోపిస్తున్నారు. గ్రానైట్ క్వారీ వద్ద మా సంపద మాకే ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల శ్రీనివాసులు, రామంజి,ఈశ్వరయ్య,నరేష్, వినయ్, దుర్గాప్రసాద్, రమణమ్మ, రమాదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో

## పీడియాట్రిక్ డిపార్ట్మెంట్ విశిష్ట సేవలు

### అపస్మారక స్థితిలో అడ్మిట్ అయిన 10 సంవత్సరాల బాబుకి పునర్జన్మ...



**అనంతపురం, మేజర్ న్యూస్, :** డిసెంబర్ 3వ తేదీన తెల్లవారుజామున పెద్దవ డుగూరు మండలం కండ్ల గూడూరుకు చెందిన 10 సంవత్సరాల బాలుడు చలనం లేకుండా కోమాలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి పీడియాట్రి డిపార్ట్మెంట్ ఎమర్జెన్సీ వార్డుకి తీసుకురావడం జరిగింది. వివరాల్లోకి వెళ్ళగా... శివరామరాజు అనే ఈ 10 సంవత్సరాల, ఏడు సంవత్సరాల అతని తమ్ముడు ఇద్దరరూ,

మిగతా 2లో



## కదిరి గొడ్డలి మిమ్మల్ని వెంటాడుతూనే ఉంటాది

- ఉనికి, అస్తిత్వం కోల్పోయారు
- ఇక ఎన్నికలోనూ మీరు గెలవలేరు
- ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఈవో అవినీతిపై సెప్టెంబర్ 29నే ముఖ్య మంత్రికి ఫిర్యాదు చేశా
- ఈవో పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు
- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

02

**కదిరి, మేజర్ న్యూస్ :** 2019 ఎన్నికల్లో గెలవడానికి మీ అధ్యక్షుడు బాబాయిని కదిరి గొడ్డలితో హత్య చేసి.. ఆ మరకను మీ పత్రికలో నారాసుర రక్త చరిత్ర


### వైకుంఠ సమారాధన



11-12-2025 గురువారం
వైకుంఠ సమారాధన
గోవిందపేట, పుట్టపర్తిలో
మా స్వగృహము నందు జరుగును.



కీ॥శే॥ చెరుకూరి చంద్రశేఖర్
USA CXO-EATEAM
పుట్టపర్తి.

భార్య : శ్రీమతి చెరుకూరి శిరీష
కుమారులు : ప్రణవ్ ఆదిత్య, అంజన్ అరవిన్
తండ్రి: చెరుకూరి చిన్ననారాయణప్ప
తల్లి: చెరుకూరి తిరుపాలమ్మ
మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు

# రైల్వే ఉద్యోగికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

## - 20 వేల రూపాయల జరిమానా...

## విధిస్తూ కర్నూలు సి బి ఐ కోర్టు తీర్పు...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డి ఎఫ్ ఎం కార్యాలయంలో పనిచేసే ఓ ఉద్యోగిపై నమోదైన లంచం కేసు ఆరోపణలు నిరూపితం కావడంతో కర్నూలులోని సి బి ఐ కోర్టు న్యాయమూర్తి రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు, మరో రూ.20,000 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు సి బి ఐ వర్గాలు తెలిపాయి. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో 2017లో జూలై–సెప్టెంబర్ మధ్య రూ.30 లక్షల రూపాయల విలువ గల తనకు కేటాయించిన పనులను పూర్తిచేసి,సదరు పనుల బిల్లుల మంజూరు నిమిత్తం ఆ కంట్రాక్టర్ అనేక దఫాలుగా సీనియర్ డి ఎఫ్ ఎం కార్యాలయం, బిల్లింగ్ సెక్షన్ లలో తాను పూర్తిచేసిన పనులకు సంబంధించిన బిల్లలను చూసే అకౌంట్ అసిస్టెంట్ ఛల్లా శ్రీనివాసులును కంట్రాక్టర్ కలిసి తనకు రావలసిన బిల్లులను మంజూరు చేయాలని పలుమార్లు విన్నవించుకున్నాడు. దీంతో తనకు రూ.15 వేల రూపాయలు ఇవ్వనిదే బిల్లు మంజూరు చేయలేనని శ్రీనివాస్ డిమాండ్ చేయడంతో బాధితుడైన సదరు కంట్రాక్టర్ సి బి ఐ ఆశ్రయించడంతో, ఛల్లా శ్రీనివాస్ పై వచ్చిన ఆరోపణలపై నిఘా ఉంచిన సి బి ఐ వర్గాలు బాధిత కంట్రాక్టర్ నుంచి ఛల్లా శ్రీనివాస్ రూ.15 వేల రూపాయల నగదును తీసుకుంటుండగా వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా అదుపులో తీసుకొని, అరెస్టు చేసిన సి బి ఐ 2017 నవంబర్ 20న కేసు నమోదు చేసి, విచారణ చేసి 2018 మార్చి 29న చార్జిషీట్ దాఖలు చేసింది. సి బి ఐ న్యాయస్థానం న్యాయమూర్తి లంచం కేసు విచారణ నిరూపితం కావడంతో ఛల్లా శ్రీనివాస్ ను దోషిగా నిర్ధారించి, రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు మరో రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు సి బి ఐ వర్గాలు తెలిపాయి.

# ఫణి "ప్రజల ప్రాణాలు" హరి!!

▸▸ మొదటి పేజీ తరువాయి



30 సంవత్సరాల క్రితం చిన్న ఉద్యోగం చేసిన వ్యక్తి, ఇప్పుడు భారీ టర్నోవర్ ఉన్న వ్యాపారం ఎలా సాధ్యమైంది?దీనిపై కూడా కొందరు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఆ ఏజెన్సీ నిర్వాహకులపై చూపుతున్న ప్రేమ అనిర్వచనీయమని అభిప్రాయం. జీఎస్టీ, కమర్షియల్ టాక్స్, మెడికల్ అండ్ హెల్త్ శాఖలు సమగ్ర తనిఖీలు చేస్తే నిజమైన పరిస్థితులు మరెన్నో బహిర్గతమయ్యే అవకాశం పుష్కలంగా ఉందని జనం విశ్వసిస్తున్నారు. మెడికల్ పరికరాలు, సర్జికల్ వస్తువులు నేరుగా ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆవశ్యకత ఉన్నప్పటికీ బిల్లుల జారీ,జీఎస్టీ అనుసరణ,సరైన స్టాక్ రిజిస్టర్,పర్మిషన్ లెటర్లు,క్వాలిటీ ధృవీకరణ,ఇవన్నీ తప్పనిసరిగా పాటించాల్సిన అంశాలు అయితే అవేవి మన ఫణి సాయి మెడికల్ ఏజెన్సీ కనుమరుగు చేస్తున్నా పట్టుకొని చేతులకు బేడీలు వేయాల్సిన దర్యాప్తు, నిఘా, ఐటి, డ్రగ్ శాఖ అధికారులు మౌనంగా ఉండటం మీదగా పలు బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే అన్నీ తెలిసిన చర్యలు తీసుకోవాల్సిన ఆ శాఖ అధికారులకు ఈ మెడికల్ ఏజెన్సీ నుండి నెల నెల రూ, లక్షల్లోనే మామూళ్లు అందుతున్నాయని తెలిసింది. ఆ వివరాలను ఇక్కడ జరుగుతున్న ఆ నాశరకం మందుల లోపాయికారి వ్యాపార ఒప్పందాలను పాఠకులకు ఉన్నత అధికారులకు మరో కథనంలో "మేజర్ న్యూస్" వివరించే ప్రయత్నం చేస్తుంది.

# బీ-ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో నవంబర్ నెలలో నిర్వహించిన పరీక్షలు బీ. ఫార్మసీ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19) రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ ఫలితాలు, బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 15) సప్లిమెంటరీ, బీ . ఫార్మసీ నాల్గవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్‌ను సంప్రధించాలని తెలిపారు.

## అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో

# పీడియాట్రిక్ డిపార్ట్మెంట్ విశిష్ట సేవలు

▸▸ మొదటి పేజీ తరువాయి



తల్లితోపాటు వారి పొలానికి దగ్గరలో ఉన్న ఇంటి వద్ద నిద్రిస్తుండగా ఆ రోజు అర్ధరాత్రి శివరామరాజు తమ్ముడు కడుపునొప్పి అని తల్లికి చెప్పగా వారు వెంటనే ఆసుపత్రికి తీసుకోవడానికి బయలుదేరారు. తర్వాత వారు హాస్పిటల్ కి చేరుకునే లోపల దురదృష్టవశాత్తు ఆ బాబు చనిపోవడం జరిగింది. తర్వాత గంటలో పెద్దవాడైన ఈ శివరామరాజు కూడా అదే లక్షణాలు చూపిస్తూ అపస్మారక స్థితిలో వెళ్ళాడు. హుటాహుటిన ఈ పిల్లాడిని అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి పీడియాట్రిక్ ఎమర్జెన్సీకి తీసుకురాగా, డ్యూటీలో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక, సత్వరంగా స్పందించి, కోమాలో ఉన్న ఈ బాబుకి వెంటిలేటర్ మరియు ఇతర సత్వర చికిత్స అందించిబీ జరిగిన పరిస్థితుల దృష్ట్యా ఇది పాము కాటు అయ్యుండే అవకాశం ఉంటుందని గ్రహించి, వెంటనే ఆ బాబుకి పాముకాటుకు సంబంధించిన వైద్యం చేయడం జరిగింది. వెంటిలేటర్ పై ఐసీయు లో ఈ విషమ పరిస్థితి నుంచి కోలుకోవడానికి హెచ్.ఓ.డి డా. రవికుమార్ సమక్షంలో, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రవీణ్ దీన్ కుమార్, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ సంజీవప్ప, వీరి సూచనలతో మిగతా అసిస్టెంట్ ప్రొఫెసర్ సిబ్బంది, రెసిడెంట్ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది...అందరూ సమన్వయంగా చికిత్స అందించి ఈ బాబు విలువైన ప్రాణాలను కాపాడటానికి తోడ్పడ్డారని సర్వజనాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం వీరిని అభినందించారు. రాత్రికి రాత్రి అనుకోని ప్రమాదంలో ఇద్దరు చిన్నారులకు ప్రాణాపాయం ఏర్పడి అందులో ఒక చిన్నారి హాస్పిటల్ కి రాకముందే మృతి చెందిన తర్వాత, ఇంకో చిన్నారి హాస్పిటల్ కి చేరుకోగానే అత్యవసర చికిత్స అందించి ఒక బాబు ప్రాణమైనా కాపాడగలిగినందుకు ఇటు తల్లిదండ్రులు, అటు హాస్పిటల్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

## కదిరి గొడ్డలి మిమ్మల్ని

# వెంటాడుతూనే ఉంటాది

▸▸ మొదటి పేజీ తరువాయి

అంటూ మీ పత్రికలో ప్రచురించు కొని సానుభూతితో గెలిచారని.. మీ పార్టీ అధ్యక్షుడిని కదిరి గొడ్డలి వెంటాడుతూనే ఉంటుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీమద్ ఖాతీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సుందరీకరణ, భృగుతీర్థం సుందరీకరణ ,చేయవలసిన అభివృద్ధి పనులపై పుర ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కే పి ఎం జి సంస్థతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వీడియో కాన్ఫరెన్సో పాల్గొ న్నారు . ఆపై మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి గంగమ్మ అమ్మవారి ఆభరణా లు కాజేసిన ఈవో మురళీకృష్ణ పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి సైతం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈవో అవినీతిపై సెప్టెంబర్ 29న ఉన్నత స్థాయి అధికారులకు లేఖ రాసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈమె మురళీకృష్ణ తో పాటు వైసిపి నాయకుడు అన్నదానం కోసం ఇచ్చిన విరాళాన్నిస్వాహా చేసినట్లు తెలిపారు. ఈవో వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఆయనను సస్పెన్షన్ చేశారన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఓ నాయకుడిగా చలామణి అవుతున్న ఆయన తన గురించి మాట్లాడారని, నా గురించి మాట్లాడే స్థాయి నీకు లేదంటూ గాటుగా హెచ్చరిం చారు. బాబాయ్ హత్యను సింపతిగా వాడుకొని గత ఎన్నికల్లో మీ పార్టీ 151 సీట్లు గెలిచిన మీరు, ప్రజలు నిజాన్ని తెలుసుకొని మీ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. ఇక మీ నాయకుడు కదిరిని చూసి భయపడే పరిస్థితికి వస్తాడన్నారు.ఎన్నికల బరిలో నిలబడలేని వారు కూడా మాట్లాడేదా? అంటూ మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధి ,పరిపాలన ఎలా చేయాలో మాకు తెలుసన్నారు. మా పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు నాలుగు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, తన నాయకత్వం పట్ల చంద్రబాబు నాయుడుకి ఉన్న నమ్మకమే అన్నారు. మీలాగా పార్టీలు మారడం లేదన్నారు.భగవంతుడి ఆశీర్వాదం, నియోజకవర్గ ప్రజల నమ్మకం, కూటమి పార్టీలను చూసి ప్రజలు ఓట్లు వేసి తనను గెలిపించాలని తెలిపారు. ప్రజలే నమ్మకాన్ని నిలపడానికి కృషి చేస్తున్నట్లు వివరిం చారు. తన నాయకత్వం పట్ల కదిరి నియోజకవర్గ ప్రజలు పూర్తి విశ్వాసం తో ఉంచారని, ఊరికి కృతజ్ఞత భావంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కదిరి నియోజకవర్గంలో ఇక ఎన్నికలను మీరు గెలవలేరని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. తాను మతాన్ని, కులాన్ని వాడుకోలేదని, డబ్బును నమ్ముకొని రాజకీయం చేయలేదని తెలిపారు. తనపై నియోజకవర్గ ప్రజలు ఉంచిన నమ్మకమే గెలిపిం చిందని తెలియ జేశారు. అధికారంలో ఉన్నాం కాబట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తగ్గి నడుస్తున్నామని లేకపోతే మరో విధంగా ఉండేదని హెచ్చరించారు.సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, కేస్ బాహవుద్దీన్ , వైస్ చైర్మన్లు రాజశేఖర్ ఆచారి , బాబయ్య, కౌన్సిలర్లు టిడిపి, కూటమినాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## జిల్లాలో స్క్రబ్ టైఫస్

# రెండు కేసుల నిర్ధారణ

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్సలు

### అప్రముత్తమైన వైద్య ఆరోగ్యశాఖ

### ఒక గర్భిణీతోపాటు మరో 12 ఏళ్ల బాలికకు నిర్ధారణ



**అనంతపురం, మేజర్ న్యూస్,** జిల్లాలో స్క్రబ్ టైంపాస్ కు సంబంధించి రెండు కేసులో నిర్ధారణ అయినట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకు చెందిన గర్భిణీతో పాటుగా, 12 ఏళ్ల వయస్సు కలిగిన బాలికకు నిర్ధారణ అయినట్లు మంగళవారం రాత్రి వారికి చేసిన పరీక్షలలో నిర్ధారణ అయిందని ఆయన తెలిపారు. స్క్రబ్ టైఫస్ నిర్ధారణ కావడంతో వారిని ఐసోలేషన్ ద్వారా ప్రత్యేక పరీక్షలను నిర్ధారించి త్వరితగతిన చికిత్సలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ఈ వ్యాధి సోకిన వారికి జలుబు జ్వరం తో పాటుగా దద్దుర్లు ఉంటాయని తెలిపారు. భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రధానంగా మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆదేశాలతో వేగవంతంగా చికిత్సలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఇందులో భాగంగా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఈ ఆంటీ వార్డు సమీపంలో నూతన గదిని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదన్నారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఆయా జిల్లాలలో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో పలు జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు.



# మల్లేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

### భారత అభివృద్ధి దాత విగ్రహ ఆవిష్కరణకు పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొనాలి - రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని 11వ శతాబ్దం, నాటి చోళ్ళ రాజుల కాలంలో ఏర్పడిన పురాతన కమల మల్లేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాపు మాట్లాడుతూ అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 12వ తేదీన మాజీ ప్రధానమంత్రి, వాజ్ పేయి విగ్రహావిష్కరణకు పార్టీలకు అతీతంగా, నియోజకవర్గ ప్రజలు తరలి రావాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశ అభివృద్ధి దాత, ఎన్నో పథకాలు అమలు చేసి, భారతదేశ చరిత్రలో అభివృద్ధికి బాటలు వేసిన మాజీ ప్రధానమంత్రి విగ్రహ ఆవిష్కరణ జిల్లాలో చేయడం, గర్వించదగ్గ విషయమని జిల్లా ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని చారిత్రాత్మక ప్రసిద్ధి గాంచిన దేవాలయం కమల మల్లేశ్వర స్వామి ఆలయంలో బిజెపి నాయకులు ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి చేశారు. అనంతరం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డికి, బిజెపి నాయకులు, ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు హనుమంత రాయుడు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు బాగేపల్లి రాజా, ఎరుకల మారెప్ప, ఆలయ అర్చకులు ఒంటారెడ్డిపల్లి తిమ్మారెడ్డి, పులి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ అల్ట్రాటెక్ సిమెంట్ తయారీ

# రాకెట్ బహిర్గతం

### కస్తూరి సిమెంట్స్‌పై విజిలెన్స్ దాడి !!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో భారీ నకిలీ సిమెంట్ రాకెట్ బయటపడింది. అధికార విభాగాల సంయుక్త దాడితో కస్తూరి సిమెంట్స్ అనే ప్రైవేట్ యూనిట్‌లో భారీ స్థాయిలో జరుగుతున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో విజిలెన్స్, కమర్షియల్ టాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, లీగల్ మెట్రాలజీ మరియు రెవెన్యూ శాఖలు సుడిగాలిలా దూసుకెళ్లి ఈ అక్రమాలను గుర్తించాయి.

**ఎలా బయటపడింది ఈ భారీ మోసం?**

గోరంట్ల మండలం, బూదిలి గ్రామంలో ఉన్న కస్తూరి సిమెంట్స్ యూనిట్ కు, రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ, నిర్ణీత మోతాదును మించి ఫ్లై యాష్‌ను కలిపి నాణ్యతలేని సిమెంట్‌ను తయారు చేస్తున్నట్లు అధికారులు తేల్చారు. అంతేకాదు, ఈ నకిలీ సిమెంట్‌ను ఊరి పేరు మార్చి అసలు అల్ట్రాటెక్ సిమెంట్, సంచుల్లో నింపి కర్నాటక రాష్ట్రానికి తరలిస్తున్న ఆధారాలు లభించాయి.

**లారీ జప్తు , నకిలీ సంచుల స్వాధీనం!**

తనిఖీల సందర్భంగా KA53B 3976 నంబర్ గల లారీని ఆపి తనిఖీ చేసిన అధికారులు మొత్తం 340 నకిలీ సిమెంట్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా Ultra Tech పేరు ముద్రించిన 88 ఖాళీ సంచులు కూడా



యూనిట్ నుండి వెలికితీశారు. UltraTech అధికారిలకు నమూనాలు చూపగా, అవి స్పష్టమైన డూప్లికేట్ సిమెంట్ అని నిర్ధారించారు.

**కఠిన చర్యలు , క్రిమినల్ కేసులు నమోదు!**

యూనిట్ యాజమానిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో BNS Act, 2023, ుతీఖసవ మీుతీఎంాూష%, 1999 కింద క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు ఏడు కేసులు నమోదు చేయగా, కమర్షియల్ టాక్స్ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కూడా చట్టపరమైన చర్యలు చేపట్టాయి.

**రూ.కోట్లాది పన్ను ఎగవేత?**

అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, నకిలీ సిమెంట్‌ను పెద్ద ఎత్తున తయారుచేసి అమ్మడం ద్వారా కోట్ల రూపాయల పన్ను, ఎగవేత జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ఈ దిశగా లోతైన విచారణను ప్రారంభించారు.

## వైద్య విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై ప్రత్యేక సదస్సు

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 09:** అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సూసైడ్ ప్రివెన్షన్ ఇండియా ఫౌండేషన్, డి ఎం ఈ మరియు



ఏపీ %డ% అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ సహకారంతో రెండు రోజుల పాటు మొదటి మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ శ్రీ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఎమోషనల్ అసెస్మెంట్ ఇన్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్ ప్రాజెక్టు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ షారోన్ సోనియా మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించి రోజువారి సవాళ్లను ఎదుర్కొనే దిశగా దృష్టి పెట్టాలని విద్యార్థులను కోరారు. బెంగళూరుకు చెందిన స్పిఫ్ ఫౌండర్ డాక్టర్ నెల్సన్ వినోద్ మోసెస్ ఈ సదస్సుకు ప్రధాన వక్తగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు చదువు ఒత్తిడి వలన భావోద్వేగాలకు లోనవుతున్నారని, మానసిక సమస్యలు ప్రారంభ దశలోనే గుర్తించి ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు లేదా నిపుణులకు తెలియజేయడం వలన పరిష్కారం లభిస్తుందని సూచించారు. సైకియాట్రి విభాగాధిపతి డాక్టర్ శారద మాట్లాడుతూ ఒత్తిడి, నిరాశ, ఆందోళన వలన ఆత్మహత్య భావాలు తలెత్తినప్పుడు నిపుణులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరదరాజులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ హవీలా, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ లలితా భవాని, డాక్టర్ ఎల్లమ నాయుడు , పీజీలు పాల్గొన్నారు..



## కైరేవు పాఠశాలలో వేసిన బోర్ కు రూ.40వేలు విలువ గల మోటరు, పలు సామగ్రి అందించిన బద్దే నాయక్

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ని ఆదర్శంగా తీసుకోని శెట్టూరు మండలం కైరేవు గ్రామానికి చెందిన



బోర్ వెల్ బోయ రామాంజినేయులు, మనోహర్ లు పాఠశాలలో బోర్ వేయించి మంచినీటి సౌకర్యం కల్పించిన సంగతి తెల్సిందే. ఇందులో భాగంగా మంగళవారం శెట్టూరు మండలం ఖైరేవు ప్రాథమికోన్నత పాఠశాలలో బద్దేనాయక్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల కోసం బోరు వేయించిన గ్రామస్థులు బోయ రామాంజినేయులు, గాజుల మనోహర్ లను మండల విద్యాధికారి వాణి, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను చూసి వారిని ఆదర్శంగా తీసుకున్నామని వారు అన్నారు. అనంతరం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, మండల విద్యాశాఖాధికారి వాణిదేవి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలతో కలసి శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మంజువాణి, ఉపాధ్యాయులు, ఉమాదేవి, ప్రభావతి, గీత, ప్రభావతి, వనజ, భువనేశ్వరి, మురళి తిప్పేస్వామి గ్రామస్తులు మహేష్, తిమ్మరాజు, ప్రతాప్, మహలింగ తదితరులు పాల్గొన్నారు.

## సూత్తూరు జాతర, ఉచిత వివాహాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

### వీరశైవలకు స్మశానానికి భూమి కేటాయిస్తాం - ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** సుత్తూరు జాతర మహోత్సవానికి, ఉచిత సామూహిక వివాహాలకు ఎమ్మెల్యే సురేంద్రబాబును విరక్తి గవి మఠం




పీఠాధిపతి కళ్యాణ స్వామి, వీరశైవ లింగాయత్ కులస్తులు ప్రజా వేదికలో మంగళవారం ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుండి వీరశైవ లింగాయత్ కులస్తులకు స్మశాన వాటిక లేక, ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం తెలియగానే వీరసేవ కులస్తులకు ఇంతవరకు స్మశాన వాటిక లేదని బాధేస్తుందన్నారు. 10ఎకరాల భూమి గుర్తించామని, ఆ భూమిని వెంటనే ఆర్డీవో, సంబంధిత తహసిల్దార్ కు సర్వే చేయించి వీరసేవ స్మశాన వాటికకు కేటాయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం గవి మఠం పీఠాధిపతి కళ్యాణ స్వామి, సూత్తూరు జాతర మహోత్సవం జనవరి 15వ తేదీ నుండి 20 తేది వరకు జరిగే సామాజిక వివాహాలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు హాజరుకావాలని పీఠాధిపతులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరశైవ కులస్తులు ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌కు మంగళకర కళాశాల విద్యార్థినుల ఎంపిక..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** ఈనెల 15 వ తేదీ జరగ నున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ వాలీబాల్ టోర్నమెంట్ కు జగరాజు పల్లి మంగళకర కళాశాల విద్యార్థులు ఎంపికైనట్టు మంగళకర విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ



సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల ఏడవ తేదీ అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఎస్కే యూనివర్సిటీ అనుబంధ కళాశాలల ఉమెన్స్ వాలీబాల్ టోర్నమెంటులో ప్రతిభ కనబరిచిన సాయి సునీత, నందిని లు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ వాలీబాల్ టోర్నమెంటుకు ఎంపిక అయ్యారన్నారు. మంగళ కళ కళాశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీఆర్య ప్రకాష్, ఏవో జయచంద్రారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, పిడి శ్రీనివాసులు తదితరులు విద్యార్థినీలను అభినందించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం దగ్ధం

### మంటల్లో మహిళ సజీవ దహనం

**బెలుగుప్ప న్యూస్:** మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన గంగమ్మ (55) షార్ట్ సర్క్యూట్ తో నివాసమున్నకొట్టం దగ్ధం అవడంతో మహిళ ఆ మంటల్లో సజీవ దహనం అయి చనిపోయిన సంఘటన సోమ వారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు



గంగవరం గ్రామానికి చెందిన గంగమ్మ భర్త నరసన్న వారి పొలంలో కొట్టం నిర్మించుకుని, తోట పనులు చేసుకుంటూ ఉండేవారు. నిన్న రాత్రి 10 గంటల సమయంలో నిద్ర పోతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల కొట్టం అంటుకోవడంతో ఆ మంటల్లో గంగమ్మ బయటకు రాలేక ఆ మంటల్లో అక్కడికక్కడే సజీవ దహనం అయ్యి చనిపోయిందని తెలిపారు. కుమారుడు ఎర్రి స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## పోలీసులు రెండు రోజులుగా పట్టణంలో కార్డెన్ సర్చ్

### 90మోటార్ సైకిల్లు, 22ఆటోలు, 14 మద్యం సీసాలు స్వాధీనం

### జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృత తనిఖీలు - డీఎస్పీ రవిబాబు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్, డీఎస్పీ రవిబాబు, ఆదేశాల మేరకు పట్టణంలోని గత రెండు రోజులుగా పోలీసులు ప్రత్యేక కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీల్లో భాగంగా రికార్డ్స్ లేని 90 మోటార్ సైకిళ్ళు, 22 ఆటోలు, 14 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ హరినాథ్ పేర్కొన్నారు. ఈ



సందర్భంగా పట్టణ హరినాథ్ మాట్లాడుతూ పట్టణంలో రౌడీషీటర్లు, అనుమానస్పద గృహాల సోదాలు చేశామన్నారు. పట్టణంలోని జయ నగర్, బట్టు వాని వీధులతోపాటు, పలుచోట్ల రౌడీ షీటర్లు అనుమానాస్పద వ్యక్తులను, వారి నివాసాలను క్షుణ్ణంగా సోదాలు జరిపామన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పట్టణ సీఐ హరినాథ్ హెచ్చరించారు. పోలీస్ శాఖ ప్రజలకు పలు సూచనలు చేశారు. కళ్యాణదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని శాంతి భద్రతలను కాపాడేందుకు ఇలాంటి ప్రత్యేక చర్యలు కొనసాగిస్తామని, డీఎస్పీ రవిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు తిరిగిన పోలీస్ లకు సమాచారం అందించాలని డీఎస్పీ రవిబాబు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మండల అభివృద్ధి అధికారి ప్రతిరోజు ఒక పంచాయతీని సందర్శించాలి

### జడ్పీ డిప్యూటీ సి ఓ వెంకట సుబ్బయ్య..

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం అరవకూరు గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్యం పై అరవకూరు గ్రామాన్ని పరిశీలించిన జిల్లా జడ్పీ డిప్యూటీ సీఓ వెంకట



సుబ్బయ్య.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటి ముందు డ్రైనేజీలు లో ప్లాస్టిక్ కవర్లు చెత్తను వేయకూడదు అంటు పంచాయతీ సెక్రటరీ కి చెపుతూ ప్రజలు కు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారి ప్రతిరోజు ఒక పంచాయతీ ని సందర్శించాలి అంటు సూచించారు... ఇంటింటికి ప్రతి ఒక్కరు చెత్త ఒక బుట్టిలో లేదా సంచిలో వేసుకోవాలి..వాటికి చెత్త వెత్తే వారు వాటిని తీసుకుని పోతారు అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కుల్లాయి స్వామి. ఏ పి ఓ పోలేరయ్య. టీడీపీ మండల నాయకులు పుట్టా.నరేష్. గ్రామస్తులు ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్. శ్రీరాములు.కురుబ శ్రీనివాసులు నాగషేకర్. సుబ్బారాయుడు. .బట్టి రామకృష్ణ.పుట్టా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూఏ వీసీ ఆచార్య హెచ్ సుదర్శనరావును కలిసిన ఆచార్య లంక అనంతరామ శర్మ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి జేఎన్టీయూ లో పని చేసిన ఆచార్య లంక అనంత రామ శర్మ కుటుంబ సభ్యులతో అనంతపురం కు విచ్చేసిన సందర్భంగా ఆయనతో కలిసి పని చేసిన ఆచార్య సుదర్శన రావు జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి గా బాధ్యతలను చేపట్టారని తెలుసుకొని వారిని అభినందించటానికి మర్యాద పూర్వకముగా కలిశారు. ఉమ్మడి జేఎన్టీయూ హైదరాబాద్ లో క్వార్టర్స్ లో గడిపిన క్షణాలను జ్ఞాపకము చేసుకున్నారు. ఈసందర్భములో ఆచార్య సుజాత, ఆచార్య దుర్గ ప్రసాద్, ఆచార్య శోభా బిందు, మాజీ ఆచార్య శంకర్, ఆచార్య శర్మ భార్య, పెద్దకూతురు పాల్గొన్నారు.



## కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

### గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదాయం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ మండలంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆదాయం ఎన్నడు లేని విధంగా ఈసారి వచ్చింది. హుండీలు లెక్కింపు కార్యక్రమం అనంతపురం దేవదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమీషనరు విజయబాబు పర్యవేక్షణలో మంగళవారం హుండీలు తెరిచి లెక్కింపు చేయగా, గత 106 రోజులకు గాను రూ.1, 07,33,695/- ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. దేవస్థానం చరిత్రలో హుండీ లెక్కుంపు ద్వారా కోటి రూపాయలు ఆదాయం రావడం ఇదే మొదటి సారని, 24 గ్రాముల బంగారం, వెండి 1 కిలో 450 గ్రాములు, విదేశ కరెన్సీ 13 డాలర్లు, 5 దినామ్స్ హుండీ ద్వారా వచ్చినట్లు పేర్కొన్నారు. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమీషనరు శ్రీమతి సుధారాణి, ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓ.వెంకటేశ్వరుడు, ఆలయ సూపరింటెండెంట్ లు వెంకటేశులు, రామ్మోహన్ రావు, ఆలయ సిబ్బంది , స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా కసాపురం బ్రాంచ్ సిబ్బంది, పోలీసులు, గ్రామ ప్రజలు , బళ్లారి, నంద్యాల ప్రాంతాలనుండి ఆలయ సేవకులు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ ఆరోగ్య రథం ద్వారా 27వ వార్డులో ఉచిత వైద్య పరీక్షల నిర్వహణ

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :-** మున్సిపల్ పరిధిలోని 27 వ వార్డ్, అంబేద్కర్ నగర్ లో ఎన్టీఆర్ ఆరోగ్య రథం సేవల ద్వారా వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రతిభావంతమైన దోహదం అందుతోంది.ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ ఇంచార్జ్ కౌన్సిలర్ శశికళ జయసింహ, మాజీ మునిసిపల్ చైర్మన్ జే పీ కె రాము, ఎస్ సి సెల్ పట్టణ అధ్యక్షులు మల్లెల రవి, బూత్ కన్వీనర్ నాగార్జున, నేతాజీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పాండురంగా, మేస్త్రి రాజేష్, శంకర, టైలర్ రమేష్, తింగుళూరు కదిరిప్ప, గోపి తో పాటు ఎన్‌టీఆర్ ఆరోగ్య రథ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.మునిసిపల్ పరిధిలోని ప్రజలకు ఆరోగ్య సేవలను ఉచితంగా అందించడం ద్వారా ప్రజల సంక్షేమం పట్ల కృషి చేయడంపై ఎం ఎల్ ఎ బాలకృష్ణకు వార్డు ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# "స్వతంత్ర భారతావని రైల్వే విద్యుదీకరణలో నూతన శకం.."

**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్: స్వతంత్ర భారతావని రైల్వే విద్యుదీకరణ నూతన శకం ప్రారంభమైంది. భారతదేశంలో విద్యుత్ రైలు రైళ్ళప్రస్థానం ప్రారంభమై వందేళ్లు...ప్రస్తుతం రైల్వేలో రన్నింగ్ లో ఉన్న 25 కెవి విద్యుత్ రైలుమార్గాన్ని రాబోయే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ విద్యుదీకరణ సామార్థ్యాన్ని 25 కెవిల నుంచి 50 కెవి కు పెంచాలని నిర్ణయించింది. రానున్న రోజుల్లో రైల్వేలో 160-180 గరిష్ట వేగంతో తిరిగే వందేభారత్, బుల్లేట్ ట్రైన్, రైలుసర్వీసు లతోపాటు, సరుకు రవాణా రైళ్ళ సంఖ్యసైతం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రైల్వేశాఖ ముందస్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న విద్యుదీకరణ సామార్థ్యాన్ని 50 కెవిలకు పెంచాలని నిర్ణయించడం, ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం.**

**దేశంలో రైల్వే విద్యుదీకరణ ప్రస్థానం:** దేశంలో 1925లో 1.5 కెవి డిసి ట్రాన్స్ ఫార్మ్ వ్యవస్థను ఏర్పాటు చేసి 1925 ఫిబ్రవరి 03న నాటి బొంబాయి వీటి-కుర్లా మధ్య తొలి విద్యుత్ రైలు సర్వీసులను ప్రారంభించారు. 1957లో నాటి పాలకులు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుదీకరణ సామార్థ్యాన్ని 25 కెవి కుపెంచి 1959లో బర్ధ్వాన్-మొగల్ సరాయి స్టేషన్ల మధ్య తొలి విద్యుత్ రైలును ప్రారంభించారు. కాలక్రమేణా రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రైల్వే మంత్రిత్వశాఖ దేశ వ్యాప్తంగా విద్యుదీకరణ వ్యవస్థను 50 (2/25) కెవి విద్యుత్ ట్రాక్షన్ సామార్థ్యాన్ని పెంచేందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా తొలి 50 కెవి ట్రాక్షన్ వ్యవస్థను మధ్య ప్రదేశ్ లోని ఖచ్ రోడ్-నగ్దా డబల్ లైన్ సెక్షన్ లో ప్రారంభించారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో 3,841 రూట్ కిలోమీటర్లు (ఆర్ కె ఎం ల), అరుణాచల్ ప్రదేశ్ లో 12 ఆర్ కిమీలు, అస్సాం-2,578 ఆర్ కిమీలు, బీహార్ -4,066 ఆర్ కిమీలు, చండీగఢ్-16 ఆర్ కి.మీలు, ఛత్తీస్గఢ్-1,313 ఆర్ కిమీలు, డిల్లీ-183 ఆర్ కిమీలు, గోవా-187 ఆర్ కిమీలు, గుజరాత్-4,777 ఆర్ కిమీలు, హర్యానా-2,026 ఆర్ కిమీలు, హిమాచల్ ప్రదేశ్-67 ఆర్ కిమీ లు , జమ్ముకాశ్మీరు-413 ఆర్ కిమీలు , జార?ండ్-2,580 ఆర్ కిమీలు, కర్ణాటక-3,737 ఆర్ కిమీలు,కేరళ -1,046 ఆర్ కిమీలు, మధ్యప్రదేశ్-5,016 ఆర్ కిమీ లు,మహారాష్ట్ర- 5,938 ఆర్ కిమీలు, మేఘాలయ-09 ఆర్ కిమీలు, మిజోరం-02 ఆర్ కిమీలు, నాగాలాండ్-11 ఆర్ కిమీలు, ఒడిశా- 2,961 ఆర్ కిమీలు, పాండిచ్చేరి-21 ఆర్ కిమీలు, పంజాబ్-2,369 ఆర్ కిమీలు, రాజస్థాన్-6,514 ఆర్ కిమీలు, తమిళనాడు-3,920 ఆర్ కిమీలు, తెలంగాణ-1,942 ఆర్ కిమీలు, త్రిపుర-271 ఆర్ కిమీలు, ఉత్తర ప్రదేశ్-9,658 ఆర్ కిమీలు, ఉత్తరాఖండ్-378 ఆర్ కిమీల చొప్పున దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 69,894 రూట్ కిలోమీటర్ల 25 కెవి విద్యుత్ రైలుమార్గాన్ని 50 కెవి లో సామార్థ్యాన్ని పెంచేందుకు రైల్వేశాఖ శ్రీకారం చుట్టింది. తద్వారా ప్రస్తుతం ఉన్న విద్యుత్ రైలు మార్గం మొత్తం పునర్నిర్మాణం చేయడం ద్వారా సర్క్యూట్ బ్రేకర్ల మార్పు, స్విచ్చింగ్ స్టేషన్లు, అదనపు కండక్టర్ ల వ్యవస్థను మొత్తం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను పునర్వ్యవస్థీకరించనున్నాట్లు రైల్వే బోర్డు వర్గాల సమాచారం.

**రూ.5,944.78 కోట్లతో దక్షిణ మధ్య రైల్వేలో 2/25 విద్యుదీకరణ అప్ గ్రేడేషన్ పనులు...**
దక్షిణాది రాష్ట్రాలకు సింహ ద్వారమైన దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 50 కెవికు విస్తరించనున్న రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టుకు రైల్వే శాఖ రూ.5,944.78 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టింది.



**మరో ఆరు 2/25 కెవి ప్రతిపాదిత విద్యుదీకరణ ప్రాజెక్టులకై రూ.1,541.34 కోట్లతో రైల్వేబోర్డుకు డి పి ఆర్ లు సమర్పణ:** పైన పేర్కొన్న విద్యుదీకరణ ప్రాజెక్టులతో పాటు మహబూబ్ నగర్- సికింద్రాబాద్-మెడ్చల్ మధ్య 282 టి కె ఎంలకై రూ.293.67 కోట్లు, శావల్యా పురం-గుంటూరు మధ్య 146 టి కె ఎం లను రూ.149.82 కోట్లు,వికారాబాద్-సికింద్రాబాద్ మధ్య 164 టి కె ఎం లను రూ.191.84 కోట్లు, వాడి-రాయచూరు మధ్య 204 టి కె ఎం లకు రూ.227.82 కోట్లు,రాయచూరు-గుంతకల్లుమధ్య 252 టి కె ఎం లకు రూ.267.10 కోట్లు, అంకాయి-పర్భని-పర్లివైద్యనాథ్ మధ్య 339 టి కె ఎం లకు రూ.411.09 కోట్ల చొప్పున మొత్తం ఆరు ప్రతిపాదిత 2/25 విద్యుదీకరణ ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.1,541.34 కోట్ల రూపాయల అంచనాలతో రైల్వేబోర్డు మంజూరు నిమిత్తం సమగ్ర నివేదిక డి పి ఆర్ లను సమర్పించారు.

**తెనాలి-గుంటూరు-క్రిష్ణకెనాల్ మధ్య 104 ట్రాక్ కిలోమీటర్ల (టి కె ఎం)కు రూ.82.55 కోట్లు,**

బల్హార్షా-రామగుండం మధ్య 426 ట్రాక్ కిలోమీటర్లకు రూ.371.32 కోట్లు, గుత్తి-ధర్మవరం-182 టి కె ఎం లకు రూ.192 కోట్లు, గూడూరు-తిరుపతి 186 టికెఎంలకు రూ.217.22 కోట్లు,విజయవాడ-ఒంగోలు-414 టి కె ఎం లకు రూ.436.24 కోట్లు, సికింద్రాబాద్-కాజీపేట మధ్య 262 టి కె ఎం లకు రూ.319 కోట్లు, వాడి-వికారా బాద్ మధ్య 224 టి కె ఎం లకు రూ.239.35 కోట్లు, కాజీపేట-డోర్నకల్ మధ్య 288 టి కె ఎం లకు రూ.263.26 కోట్లు,రాజమండ్రి-దువ్వాడ, సామర్లకోట-కాకినాడ ఓడరేవు మధ్య 391 టి కె ఎం లకు రూ.451.87 కోట్లు, బళ్ళారి-గుంతకల్లు మధ్య 100 టి కె ఎం లకు రూ.112.24 కోట్లు, గుంతకల్లు-డోన్-నంద్యాల మధ్య 250 టి కె ఎం లకు రూ289.01 కోట్లు, గుంతకల్లు-కడప మధ్య 368 టి కె ఎం లకు రూ.438.91 కోట్లు, ఖమ్మం-కొండపల్లి మధ్య 205 టి కె ఎం లకు రూ.233.81 కోట్లు, రామగుండం-కాజీపేట్ మధ్య 276 టి కె ఎం లకు రూ.290.65 కోట్లు, ఒంగోలు-గూడూరు మధ్య 462 టి కె ఎం లకు రూ.430.97 కోట్లు, కొండపల్లి-విజయవాడ- రాజమండ్రి మధ్య 356.5 టి కె ఎం లకు రూ.372.71 కోట్లు, కడప-రేణిగుంట -గుత్తి-పెండేకల్లు మధ్య 281 టి కె ఎం లకు రూ.253.69 కోట్లు, మెడ్చల్-ముదే?డ్ మధ్య 225 టి కె ఎం లకు రూ.193.26 కోట్లు, మహబూబ్ నగర్-డోన్ మధ్య 184 టి కె ఎం లకు రూ.122.81 కోట్లు, పగిడిపల్లి-గుంటూరు,విష్ణుపురం-మోటు మర్రి మధ్య 337 టి కె ఎం లకు రూ.188.31 కోట్లు, ఖమ్మం-డోర్నకల్-భద్రాచలం మధ్య 101 టి కె ఎం లకు రూ.63.45 కోట్లు,నంద్యాల-శావల్యా పురం మధ్య 368 టి కె ఎం లకు రూ.382.15 కోట్ల రూపాయల చొప్పున మొత్తం రూ.5,944.78 కోట్ల రూపాయల వ్యయంతో 2/25 కెవి విద్యుత్ ట్రాక్షన్ అప్ గ్రేడేషన్ పనులు చెపట్టనున్నట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం.

### టవర్ క్లాక్ వద్ద చిరు కార్మికుడి

# దారుణ దుస్థితి!!


### రిపేర్లు లేని రోజులు

### దొంగతనం దెబ్బ.. అప్పుల ముంపులో ల్యాప్టాప్ టెక్నీషియన్!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ ప్రాంతం%ా% ఇక్కడే ఒక చిన్న లాప్టాప్ రిపేరు షాప్ నడుపుకుంటూ గడిచిన ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న యువకుడు రఫీ. కానీ గత కొన్ని నెలలుగా వ్యాపారాలు బాగా పడిపోవడంతో అతని జీవితం పూర్తిగా కుంటుపడిపోయింది.రోజు రోజుకూ రిపేరింగ్ పనులు లేకపోవడంతో తన చిన్న షాపు అద్దె అయిన నెలకు రూ10,000 కూడా కట్టలేని పరిస్థితికి చేరాడు. "మూలిగే నక్కపై తాటికాయ" అన్నట్లు, ఇబ్బందుల్లో ఉన్న అతని జీవితానికి మరో దెబ్బ తగిలింది.

**రిపేర్ చేసిన ల్యాప్టాప్ , అమ్మకపు డబ్బు , ఒక్కసారిగా మాయం.**

టవర్ క్లాక్ సమీపంలోని రఫీ షాపుకు కొద్ది రోజుల క్రితం ఒక పాత ల్యాప్టాప్ అమ్మకానికి వచ్చింది. దానిని రిపేరు చేసి తెలిసిన ఒక వ్యక్తికి రూ30,000కు అమ్మాడు. ఆ డబ్బులతో పాటు తన వద్ద ఉన్న రూ2,000 కలిపి మొత్తం రూ32,000ను డెస్క్ డ్రాయర్‌లో వేసి తాళం పెట్టి భోజనానికి ఇంటికి వెళ్లాడు.



కానీ మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు జరిగిన వ్యవధిలో గుర్తు తెలియని వ్యక్తి అతని షాపు తాళం తెరిచి రూ32,000 నగదును దోసుకున్నాడు. రఫీకి ఇది జీవితాన్ని మార్చేసిన దెబ్బగా మారింది.
అమ్మకానికి ఇచ్చిన ల్యాప్టాప్‌కు యజమానికి తిరిగి రూ30,000 చెల్లించాల్సి ఉండగా, డబ్బులు దొంగతనం కావడంతో అతను తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. కుటుంబం నడపలేక, రిపేర్లు లేక, అద్దె కట్టలేక ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న రఫీ ఇప్పుడు పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు.

**పోలీసుల వద్ద ఫిర్యాదు.. విచారణ ప్రారంభం.**

తాను ఎదుర్కొంటున్న పెద్ద నష్టాన్ని మాటల్లో చెప్పలేని స్థితిలో ఉన్న రఫీ, చివరకు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.
రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, సీసీ కెమెరాలను పరిశీలిస్తూ పూర్తిస్థాయి విచారణ చేపట్టారు.

**జీవితం మొత్తం చీకటిలోకి నెట్టేసిన ఘటన! రోజూ కనీసం రిపేరు పనులైనా రావట్లేదు.** అద్దె కోసమే 10 వేల రూపాయలు వెళ్తున్నాయి. ఇప్పుడు ఈ దొంగతనం నా జీవితం మొత్తాన్ని చీకటిలోకి నెట్టేసింది .అంటూ రఫీ కంటతడి పెట్టాడు.
చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితులకు ఇది నిదర్శనం. నగరంలో పనిచేస్తున్న చిన్న చిన్న టెక్నీషియన్లు, రిపేరింగ్ వర్కర్లు తరచూ ఇలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రఫీ ఎదుర్కొంటున్న పరిస్థితి ఇటువంటి చిరు కార్మికుల ఆర్థిక స్థితి ఎంత కఠినంగా మారిపోయిందన్నదానికి

## ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలు

# నాణ్యత పాటించకపోతే చర్యలు

### రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు దేవి గంజి మాల

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో నీ చిన్నారులు, విద్యార్థులకు పౌష్టికాహారం నిమిత్తం సరఫరా చేసి నిత్యావసర సరుకులు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు సరఫరా చేయని కాంట్రాక్టర్ల పైన, ఆహార తయారీలో నాణ్యత శుభ్రత పాటించని నిర్వాహకుల పైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు దేవి గంజి మాల పేర్కొన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం స్థానిక కేజీబీవీ నీ ఆమె సందర్శించారు. వసతి గృహం లోని నిత్యావసర వస్తువులను, ఆహారతయారీని, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులను, వంటశాలను పరిశీలించారు. వసతి గృహ నిర్వహణపై చిన్న చిన్న పొరపాట్లు ఉన్న సరిదిద్దుకోవాలని సూచించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భవతులు, ప్లే స్కూల్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు అమలు చేయాలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి, ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులకు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు నాణ్యమైన శుభ్రమైన పౌష్టికాహారం అందించాలని, నాసిరకమైన నాణ్యత, అపరిశుభ్ర వాతావరణంలో ఆహారాన్ని అందించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసి నిత్యావసర సరుకులు ప్రభు త్వం నిర్దేశిత ప్రమాణాల మేరకు అందించాలని, నాసిరకమైన మెనూ అనుసరించక నిత్యావసర సరుకులు కూరగాయలను సరఫరా చేసే కాంట్రా క్టర్ పై చర్యలు చేపడతామన్నారు. వసతి గృహ, పాఠశాలల సిబ్బంది నాసిరకమైన నిత్యవసర సరుకులను కాంట్రాక్టర్లు సరఫరా చేసిన తిరస్కరించాలని, వాటిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు, ఫిర్యాదు చేసిన స్పందించక నాశరకమైన నిత్యవ సర సరుకులు సరఫరా చేసే గుత్తేదారుల కాంట్రాక్టు రద్దు చేస్తామన్నారు. వసతి



గృహాలలోని విద్యార్థులకు అందించే పాల నుండి, ఆహారం వరకు నాణ్యత పాటించాలన్నారు. ఆహార తయారీలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలపై అందించే నిత్యవసర సరుకులు ప్రతి లబ్ధిదారునికి అందేలా చర్యలు చేపడతామని, అవకతవకలకు పాల్పడి డీలర్ల పై చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక కేజీబీవీలో స్వల్ప పొరపాట్లు గుర్తించామని మొదటి తప్పుగా క్షమించడం జరిగింద న్నారు. తమ పర్యటన సంతృప్తికరంగా సాగిందని కేవలం ఒక పాఠశాలలో నిర్వహణ సరిగా లేకపోవడంతో సోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. తమ పర్యటన అనంతరం సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి రాజేంద్ర, డీఈవో కిష్టప్ప, ఏ ఎం ఓ. ఎం ఏ మాలిక్. ఈజీ సీడిఓ అనిత. వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, అధికారులు, స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎంపీడీవో శకుంతల, ఎంఈఓ లు రమణప్ప, వెంకటా చలపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రానికి చెందిన మహిళలకు సామూహిక శ్రీమంతం నిర్వహించి పౌష్టికా హారాన్ని అందించారు.

## సజావుగా మండల సర్వసభ్య సమావేశం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలో గ్రామ చివాలయ సిబ్బంది పనితీరు మార్చుకొని ప్రజలకు అందుబాటు లో ఉండి ప్రజా సమ స్యలను పరిష్కరిం చాలని ,కొంతమంది కార్యదర్శులు మధ్యా హ్న సమయానికి ఇంటి బాట పడుతున్నారని, పద్ధతి మార్చుకొని ప్రజలకు సేవ అందిం చాలని ఎంపీపీ రమణారెడ్డి హెచ్చ రించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గై హాజరైన శాఖల వారికి మెమోలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి ప్రణాళికల కోసం మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి గై హాజరడం కావడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ పోల్ మార్పుల ప్రక్రియలో కాంట్రాక్టర్లు చేస్తున్న పని పట్ల పంచాయితీల యం దు పలు పైపులైన్లు ధ్వంశమవుతున్నాయని, వాటి సమస్య పరిష్కారానికి మేము ఎవరిని అడగాలని సంబంధిత విద్యుత్ అధికారులు అసలు స్పందించడం లేదని సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు ఎవరు హాజరు కాకపోవడం పట్ల ఉన్నత అధికా రులకు ఎంపీపీ రమణారెడ్డి ఫోన్లో తెలపగా పొంతన లేని సమాధానాలు చెప్ప డంతో గై హాజరుకు సంబంధించి వారికి మెమోజారీ చేయా లని అధికారులకు ఎంపీపీ ఆదేశించారు. మండల పరిధిలో ఉన్న సచివాలయ యందు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల కొరత గురించి కార్యదర్శి విజయ్ పి ఆర్ శాఖ వారి దృష్టికి తీసుకు వెళ్లగా ఉన్న సిబ్బందితోనే విధులు నిర్వహించేలా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండల విద్యాశాఖ అధికారి తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యందు జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు



విద్యావ్యవస్థలు ఉన్న పరిణా మాలు. ప్రభుత్వం నుండి అందుతున్నతల్లికి వందనం విద్యార్థులకు అందజేస్తున్న పలు రకాల అంశాలపై సమగ్రహంగా వివరిం చారు. డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ వైద్య వ్యవస్థలో మండల వ్యాప్తంగా ఉన్న సిబ్బంది పనితీరు, ప్రభుత్వం నుండి ప్రజలకు అందజేస్తున్న వైద్య సేవలను సమగ్రహంగా వివరిం చారు. మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ వ్యవసాయశాఖ యందు ఇప్పటివరకు నిర్వహించిన కార్యక్రమాలు. పంటమోదు ఈక్రాప్. రైతు సేవలో ప్రభుత్వం. రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న పరికరాల సమా చారం వివరించారు. అన్నదాత సుఖీభవ ఇంకా కొద్ది మంది రైతులకు జమ కాలేదని వాటి సమస్య పరిష్కరించాలని కే పూలకుంట ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి తెలపగా. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే నివేదికలు పంపమ ని ఏవో లక్ష్మి ప్రియ తెలిపారు. పశుసంవర్ధక శాఖదికారి మల్లికార్జున పాడి పశువుల రైతులకు అందించే పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఇంచార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ప్రజలుకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని. అలాకాని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని. ప్రతి గ్రామంలో పన్ను వస్సుల్లో ప్రజలతో మమేకమై పన్ను కట్టడం ద్వారా వచ్చే లాభాలను ఎవరైనా వివరిం చాలన్నారు. తమ గ్రామానికి బస్సులు మంజూరు చేసి సమస్యలు పరిష్కరిం చాలని వైస్ ఎంపిపి నారాయణస్వామి. ఉబిచర్ల ఎంపిటిసి నరసింహారెడ్డి కోరగా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్టీసీ ఉత్తన్న తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు. ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళ వారం జిల్లా మలేరియా అధికారి ఓబులు తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ " కార్యక్రమ వివరాలు అడిగి తెలుసుకు న్నారు. గర్భిణులు సమతుల ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. తదుపరి పి హెచ్సి లోని ల్యాబోరేటరీని తనిఖీ చేశారు. అర్హులైన వారందరికీ అన్నిరకాల వైద్య పరీక్షలు చేయాల న్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగీ పరీక్షలు అనుమానిత కేసులన్నింటికీ చేయా లన్నారు. లేబోరేటరీ లో రికార్డుల నిర్వహ ణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఫీల్డ్ సిబ్బంది ని ఉద్దేశించి మాట్లా



డుతూ ఇటీవల వార్తలలో వినిపిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి, ప్రజలకు సరైన అవగాహన కల్పించాల న్నారు. వైద్యాధికారి అపర్ణ, ఓ.పి. సేవలు, సిబ్బంది విధులను, ఇతరములను ఆయ నకు వివరించారు. వారి వెంట సహాయ మలేరియా అధికారి గిరిధర్ రెడ్డి, సహాయ మలేరియా అధికారి లక్ష్మి నాయక్, కదిరి మలేరియా సబ్ యూ నిట్ అధికారి దేవలా నాయక్, సూపర్ వైజర్ శశిధర్ కూడా ఉన్నారు.కార్యక్రమంలో సి. హెచ్. ఓ. ఫక్రుద్దీన్, సూపర్ వైజర్ నాగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ గాయత్రి, కార్తీక్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు చాంద్, అనిల్, బాబు,యమ్.యల్. హెచ్. పి. లు ,ఏ.యన్. యమ్ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పూజ సందర్భంగా అయ్యప్పకు నెయ్యాభిషేకం



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం 49వ మండల పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఉభయదారులు గోవుల శ్రీనివాసులు, సాయి రెడ్డి దంపతుల తో గణపతి హెూమం నిర్వహించారు. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి వారి సహకారంతో స్వామివారికి 49 కేజీల ఆవు నెయ్యితో నెయ్యాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప మాలదారులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ జి. శంకరయ్య, కే. వెంకటరమణ, కే రమేష్ బాబు తదితరులు పూజలో పాల్గొని అఖండ భజనలు నిర్వహించారు.

## నీలకంఠాపురంలోని శాంత జయరామ్ కంటి ఆసుపత్రికి సోలార్ లైట్ ల వితరణ..





**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల నీలకంఠాపురం గ్రామంలోని ఎల్వీ ప్రసాద్, నేత్రవైద్య విజ్ఞాన సంస్థ.వారి శాంత జయరామ్ కంటి ఆసు పత్రికి తమిళనాడుకు చెందిన సోలార్ కంపెనీ యజమాని టి,వేలు తన వంతు సాయంగా అందాజు ఆరు లక్షల విలువ గల సోలార్ లైట్లును వితరణ చేయడం జరిగినది.కంటి ఆసుపత్రికి వితరణ చేసిన లైట్లను నీలకంఠాపురం దేవస్థానముల చైర్మన్,రఘువీరారెడ్డి,ఆసుపత్రి సిబ్బంది మరియు గ్రామస్తులతో కలిసి లైట్లను వెలిగించడం జరిగింది.

## వాల్మీకి విగ్రహప్రతిష్టకు బండికిష్టప్ప విరాళం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మహర్షి వాల్మీకి విగ్రహప్రతిష్టకు నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు బండి కిష్టప్ప తనవంతుగా రూ.10,100 లు విరాళంగా డి.హీరేహాళ్ మండలం దొడగట్ట గ్రామస్థులకు మంగళవారం అందజేశారు. గ్రామంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయడానికి సహకరించాలని రామాంజినేయులు, జటంగి, శ్రీనివాసులతో పాటు మరో పదిమంది గ్రామస్థులు బండికిష్టప్పను అతని స్వగృహంలో కలిసి కోరారు. స్పందించిన ఆయన తనవంతు సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, యూత్ కమిటీ సభ్యులు హరీష్ కుమార్, మీడియా సలహాదారు తలారి మల్లయ్యా, సభ్యులు అజయ్ టైలర్ రఘు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియు ఏపీ కౌన్సిల్ సమావేశమునకు రాష్ట్రమంత్రి సవితమ్మను ఆహ్వానించిన

### ఎస్టియు ఏపీ జిల్లా నాయకులు



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు ఏపీ 79 వ కౌన్సిల్ సమావేశం ఈ నెల 14 న కడప నందు జరుగు రాష్ట్ర కౌన్సిల్ సమావేశమునకు రాష్ట్ర మంత్రి మరియు కడప జిల్లా ఇంచార్జ్ సవితమ్మ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెనుకొండ లో మంత్రి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర కౌన్సిలర్ ఎం సుధాకర్ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోబ్రే నాయక్ మరియు జిల్లా ఆర్థిక కార్యదర్శి బూసా జయకృష్ణ హిందూపురం ఎస్ టి యు ఏపీ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు ఏపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మాటల ప్రభుత్వం కాదు.. పేదల్ని ఆదుకునే ప్రభుత్వం

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత!!**

**19మందికి రూ.11.23లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**



రామగిరి మేజర్ న్యూస్: అధికారం ఉన్నన్ని రోజులు మాటలు చెబుతూ.. అధికారం పోయాక విమర్శలు చేసే ప్రభుత్వం మాది కాదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజ కవర్గంలోని చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండ లాలకు చెందిన 19మంది లబ్ధిదారులకు, 11లక్షల 23వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ప్రజలకు ఎలాంటి జబ్బులు వచ్చినా వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కొన్నిసార్లు ఎన్టీఆర్ వైద్య సేవలు అందక, ఇతర ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నట్టు చెప్పారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. అంతేకాకుండా గతం కంటే మెరుగ్గా ఎన్టీఆర్ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. వైసీపీ నాయకులు అధికారంలో ఉండగా మెడికల్ కళాశాలలు నిర్మించకుండా.. ఇప్పుడు ఆందోళనలు చేస్తున్నారన్నారు. పీపీపీ మోడల్లో ప్రభుత్వం నిర్మిస్తుంటే.. ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఆందోళనతో వారు ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని ప్రజలు నమ్మబోరని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## వాజపేయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి మోహన్ శేఖర్**



గోరంట్ల, మేజర్ న్యూస్ : భారత దేశ మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం కాలేజ్ సర్కిల్ లో ఈ నెల 11వ తేదీ ఉదయం జరుగుతుంది. సుపరిపాలనధ్యక్షుడు అజాత శత్రువు, భారతరత్న అయిన అటల్ జి విగ్రహావిష్కరణ, బహిరంగ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పలువురు కేంద్ర, రాష్ట్ర నాయకులు విచ్చేయుచున్నారని, జిల్లాలోని బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి మోహన్ శేఖర్ పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎన్నిక

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ లో గల జీ వి ఈ జెడ్పి జిహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించిన జూడో క్యాడేట్ జూనియర్ పోటీలు జిల్లా సెక్రటరీ భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెడ్మాస్టర్. వై సుమన ఉపాధ్యాయ బృందం పిడి స్వరూప, సరళ, టిడిపి నాయకులు జింక. పురుషోత్తం, సీనా ఆర్చరీ అసోసియేషన్ సెక్రటరీ శివ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ క్యాడేట్ మైనస్ 40 కేజీ విభాగంలో గవ్వల యువ సంధ్యా ఎన్ జాహ్నవి మైనస్ 44 కేజీలు, కె.జన శ్రీ మైనస్ 48 కేజీలు, జూనియర్ క్యాటగిరి మైనస్ 48 కేజీలు, గాజుల సుస్మిత మైనస్ 52 కేజీ విభాగంలో కొండా అర్చన గోల్డ్ మెడల్ సాధించి కర్నూల్ లో ఈ నెల 19, 20, 21 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం జూడో కోచ్ ఇనాయత్ భాష ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు.



## వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ధర్మవరంలో ప్రారంభం కానున్న "అటల్,మోడీ సుపరిపాలన యాత్ర"కు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ విచ్చేయనున్న సందర్భంలో కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లపై ఈ నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఎస్పీలు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, రాష్ట్ర నాయకులు జిఎం శేఖర్, పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులతో కలిసి సభ స్థలాన్ని పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించారు. అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు అందించారు.

## ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలి

**- స్టేట్ ఫుడ్ కమిషనర్ సభ్యులు అంజనాదేవి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్టేట్ ఫుడ్ కమిషనర్ సభ్యులు అంజనాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా ధర్మవరం పట్టణంలోని పలు ఎఫ్ పీ(రేషన్ డీలర్ల దుకాణం) షాపులను, మండల లెవెల్ స్టాక్ పాయింట్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు కొత్తపేటలోని ఎఫ్ పీ 92వ షాపు, బస్టాండ్లోని 29వ ఎఫ్ పిషాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి స్టాకును వారు పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అంతకమునపు పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల మండల లెవెల్ స్టాక్ పాయింట్ ను కూడా వారు తనిఖీ చేశారు. స్టోర్ డీలర్ వద్ద ఫిర్యాదు అందితే స్టాక్ పాయింట్ అధికారులకు, సిబ్బందిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ బాబు, సిఎస్డిటి చెన్నకేశవ నాయుడు, విద్యాశాఖ డీఈవో కిష్టప్ప, ఎంఈఓ గోపాల్ నాయక్, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారు

## టీడీపీ సభ్యత్వం.. కార్యకర్తలకు ఒక వరం..

**ప్రమాద బీమా కి ఐదు లక్షల రూపాయల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**



**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి సభ్యత్వం అనేది తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకి గొప్ప వరం అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన సభ్యత్వం నిజంగానే కార్యకర్తలకు గొప్ప వరము అని నిరూపితమైంది. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన అగ్రహారం సూర్యనారాయణ కుమారుడు చంద్రాయుడు గత నాలుగు నెలల క్రితం యాక్సిడెంట్ అయి చనిపోవడం జరిగింది. చంద్రాయుడు కి టీడీపీ సభ్యత్వం కార్డు ఉండడం వల్ల ప్రమాద బీమానీ 5.లక్షల రూపాయల్ని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ప్రత్యేకంగా చొరవ తీసుకొని మంగళవారం వెంకటాపురంలో ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా ని అందజేయడం జరిగింది. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినందుకు సూర్యనారాయణ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు పరిటాల సునీతమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్, కన్వీనర్ సుధాకర్, జై చంద్ర నాయుడు, డీలర్ రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**.. జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ బి నాగేంద్ర నాయక్.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ బీ! పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ బి నాగేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండలం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కాయకల్ప్ లో భాగంగా డాక్టర్ బి. నాగేంద్ర నాయక్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్పటల్లో స్టాఫ్ నర్స్ , ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసీ ఆఫీసర్లు నిర్వహించు పలు రికార్డులను పరిశీలించడం జరిగింది.అలాగే ఆసుపత్రి నందు ఆసుపత్రి బయట ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా గమనించడం జరిగింది. అలాగే రోగులకు అందుతున్న సేవలు గురించి ద్వారా ఆరా తీశారు. అలాగే ఈ హెచ్ ఆర్ ,అభా ఐడి జనరేషన్ గురించి ఆరా తీయడం తీశారు. ఆసుపత్రి నందు నిర్వహించు పలు రికార్డులను తనిఖీ చేశారు.అలాగే ఆసుపత్రి నందు గల మరుగుదొడ్లను అవి సక్రమంగా శుభ్రంగా ఉంచుతున్నారా లేదా అనే విషయంపై పలు సూచనలను చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ పుష్పలత , డాక్టర్ దిలీప్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ తప్పనిసరి



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండలంలో ప్రజా సేవల నాణ్యతను పెంపొందించడం లక్ష్యంగా తీసుకున్న చర్యల భాగంగా జిఎస్ డబ్ల్యూ ఎస్ డివై ఎంపీడీవో మేషియా మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. చిల్లవారిపల్లి, కునుకుంట్ల, దాడితోట తదితర గ్రామాల్లోని సచివాలయాలను వరుసగా సందర్శించిన ఆయన, సచివాల యాల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డు నిర్వహణ, హాజరు వ్యవస్థ తదితర అంశాలపై సమగ్ర పరిశీలన చేపట్టారు. తనిఖీల అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి ఉదయం–సాయంత్రం సమయాలకు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలి అని స్పష్టం చేశారు. ప్రజా సేవల్లో లోపాలు తలెత్తితే అభివృద్ధి కార్యక్రమాలు గాడి తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గొట్లూరు అనిల్



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ శ్రీ సత్య సాయి బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ధర్మవరం మండలం గొట్లూరు గ్రామానికి చెందిన కురభ అనిల్ కుమార్ ను ఎంపిక చేశారు.. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూనాపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కి,నియోజకవర్గ మంత్రి ఇన్చార్జి హరీష్ బాబు ,అభినందనలు తెలియజేశారు. గ్రామ, బూతు స్థాయి నుండి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి సవిత

పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఫారెస్ట్ శాఖ అధికా రులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. పెనుకొండ పట్టణ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అటవీ అభివృద్ధి కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, పర్యాటక అభివృద్ధి గురించి చర్చించారు.మంత్రి సవిత మాట్లాడుతూ పెనుకొండ కొండ ప్రాంతం చారిత్రక ప్రాధాన్యం కలిగినదని, ప్రకృతి సౌందర్యం, ఆధ్యాత్మిక వైభవం కలిసిన ప్రత్యేక ప్రాంతమని పేర్కొ న్నారు. ఈ ప్రాంతాన్నిమరింత అభివృద్ధి చేయడానికి పర్యాటకులను ఆకర్షించేలా మార్చడానికి అధికారులు సమన్వయంతో పని చేయా లని మంత్రి ఆదేశిం చారు. సమావేశంలో ముఖ్యంగా నగరవనం ఏర్పాటు,పెనుకొండ పట్టణ పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక నగరవనం ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు. కొండపై నిర్మించాల్సిన ఫారెస్ట్ గెస్ట్ హౌస్, పర్యాటకులు, కోసం అవస రమైన గెస్ట్ హౌస్ ఏర్పాటు కీలకమని మంత్రి పేర్కొన్నారు. దీని రూపకల్పన, స్థల ఎంపిక, నిర్మాణ



విధానాలపై సమావేశంలో సవివరంగా చర్చ జరిగింది.కొండ పై వాతావరణానికి అనుకూల మొక్కల నాటాలన్నారు."ప్రకృతి సంరక్షణనే అభివృద్ధి యొక్క తొలిమెట్టు. పెనుకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు కార్యాచరణ వేగవంతం చేస్తాం. పచ్చదనం విస్తరించేందుకు ప్రజల సహకారం కూడా అవసరం" అని అన్నారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ రేంజర్ అధికారి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోని ఆర్వో ప్లాంట్

### తాగునీటి కోసం అవస్థలు పడుతున్న విద్యార్థులు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెలిచలమల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గత నాలుగు నెలలుగా విద్యార్థులకు మంచి నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో నీరుఅందక విద్యా ర్థులు, వంట సిబ్బంది నానా ఇబ్బం దులు పడుతున్నట్లు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది విద్యా ర్థులు ఇంటి వద్ద నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకొని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాల సిబ్బంది ఆర్ఓ ప్లాంట్‌ను మరమ్మత్తు చేయించే చర్యలు తీసుకోకపో వడంతో విద్యార్థులు మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయంలో వెంటనే ఉన్నతాధికా రులు స్పందించి ఆర్ఓ ప్లాంట్ మరమ్మత్తులు చేపట్టి విద్యార్థులకు పరిశుభ్రమై న నీరు అందేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## జమ్ములబండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల తనిఖీ : ఎంఈఓ



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం జమ్మలబండ జడ్పీ హైస్కూల్ ఎంఈఓ ఎం ప్రసాద్ విజిట్ చేశారు, ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు పదవ తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించాలి 100 రోజులు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకొని ఉదయం సాయంత్రం స్టడీ హవర్స్ నిర్వహించుకోవాలి విద్యార్థులు కష్టపడి చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు.

## గర్భిణులకు అన్నదానం



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణీలకు అగళి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఆలూ డి గ్రామానికి చెందిన భాను ప్రకాష్ అన్నదానం చేశారు. ఆరోగ్య పరీక్షల నిమిత్తం మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలన్న లక్ష్యంతో మంగళవారం భాను ప్రకాష్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూడి గ్రామానికి చెందిన మాస్టర్ నరసింహప్ప గర్భిణీలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద, సూపర్వైజర్ జయలక్ష్మి, అగళి మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు భాను ప్రకాష్, ఆ లూడి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాస్టర్ నరసింహప్ప, ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆశా వర్కర్లు , తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం ఏర్పాటు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 9 వ తేదీనగర్భిణీ స్త్రీలకు రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. సోమందేపల్లి ప్రభుత్వా ఆసుపత్రిలో ఎస్ఆర్ఆర్ చారిట బుల్ ట్రస్ట్ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో గర్భిణీలకు అన్నదానం చేసిన సోమందేపల్లి మండల టిడిపి నాయకులు, రాష్ట్ర మంత్రి సవితమ్మకు గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది. కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేశులు, మాజీ కన్వీనర్ సిద్దలింగప్ప, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ ఎంపిటిసి కిష్టప్ప, చాకర్లపల్లి శ్రీరాములు, ఆకులరమణ, అమరప్ప యాదవ్, పందిపర్తి శ్రీనివాసరెడ్డి, ఖాజాపురం శంకర యాదవ్, మద్దిలేటి, మహిళా లీడర్స్ అనసూయమ్మ, రత్నమ్మ, సుజాతమ్మ, వరలక్ష్మి, సువర్ణమ్మ, డాక్టర్ ఓంకార్, జూనియర్ అసిస్టెంట్ రవీంద్ర,ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది టీడీపీ నాయకులు, కార్య కర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## "ఉల్లాస్ - అక్షర ఆంధ్ర" వలంటీర్ టీచర్ల శిక్షణ



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఉల్లాస్, అక్షర ఆంధ్ర కార్యక్రమంలోభాగంగా టీచర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం మండల సమాఖ్య సమావేశ భవనం లో మంగళ వారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి 2 సురేష్ బాబు మాట్లాడుతూమండలంలో ఈ సంవత్సరంలో 1907 మంది నిరక్షరాసులను గుర్తించి, వారిని డి ఆర్ డి ఎ .డి.డబ్ల్యు. ఎం ఏ.సహకారంతో ఫిబ్రవరి 2026 వరకు తరగతులు నిర్వహించి, అనంతరం మార్చి 2026లో ఎఫ్.ఎల్.ఎన్. ఏ. పరీక్షలను నిర్వహించి, ఉత్తీర్ణులైన వారిని అక్షరాసులుగా గుర్తించి సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామని తెలిపారు.వయోజన విద్య పర్యవేక్షకులు సుధాకర్ మాట్లాడుతూకేంద్రాల నిర్వహణ విధానం, వయోజనులకు బోధించే పద్ధతులపై వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.వాలంటీర్ల సహకారంతో మండలంలోని వయోజనులందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్ది, మండలాన్ని అక్షరాస్యతలో సాధించుటలో అగ్రస్థా నంలో నిలపాలని కోరారు.వెలుగు సిబ్బంది నిర్వహించే ప్రతి సమావేశంలో "ఉల్లాస్ అక్షర ఆంధ్ర"ను అజెండాలో మొదటి అంశంగా ఉంచాలని ఏపిఎం. ఏపీవోలుకు సూచించారు. సమావేశం అనంతరం , అక్షర ఆంధ్ర వాచకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోపాల్, వెలుగు సీసీలు, అకౌంటెంట్‌లు, అనిమేటర్‌లు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అక్షర ఆంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

## గలిబిపల్లి లో కోటి సంతకాల సేకరణ



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధిలో గల గలిబిపల్లి, సోమిరెడ్డిపల్లి గ్రామం లో కన్వీనర్ నిసార్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ ప్రస్తుత టిడిపి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తుందని కావున రాబోయే కాలంలో మెడికల్ విద్య కూడా ప్రైవేటీకరణ జరుగుతుందని కావున పేద విద్యార్థులు కూడా మెడికల్ చదువ లేరని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రైవేటీకరణ ఆపాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు ఈ విషయమై ప్రజల్లో అవగాహన కల్పించి మెడికల్ విద్య ప్రైవేటీకరణ చేయరాదంటూ సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి , గలిబిపల్లి మంజు, భాస్కర్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విత్తన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలి

### ఏపీ రైతు సంఘం డిమాండ్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో విత్తనాలకు రైతులు నష్టపోతే ఎలాంటి బాధ్యత విత్తన కంపెనీలకు ఉండదు. ఆ రకంగా రైతుల ప్రయోజనం కంటే కంపెనీల ప్రయోజనం కొరకే ఈ చట్టం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని, అందుకే దేశవ్యాప్తంగా విత్తన బిల్లు 2025, విద్యుత్ బిల్లు 2025 ప్రతులను దగ్ధం చేసే కార్యక్రమం అన్ని గ్రామాల విస్తారంగా నిర్వహించాలని, నిరసన కార్యక్రమాల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి మన అభ్యంతరాలను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, మండల కార్యదర్శి నాగిరెడ్డి, మండల కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రబీలో బోర్లు బావుల కింద వేరుశనగ సాగు చేసే రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ.

### -హాజరైన మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప.



మడకశిర, మేజర్ న్యూస్: రబిలో బోర్లు బావులు కింద వేరుశనగ సాగు చేసే రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తన పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తెలిపారు. మండల పరిధిలోని వైబిహళ్లి పంచాయతీ కేంద్రంలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం ఏవో తిమ్మప్ప ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు వేరుశనగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో తిమ్మప్ప మాట్లాడుతూ, మండలానికి 500 క్వింటాళ్ల వేరుశెనగను కేటాయించినట్లు తెలిపారు. ఒక క్వింటాలు పూర్తి ధర 9200 కాగా సబ్సిడీ 3680/- ఫోను రైతు వాటా 5520/- రూపాయలను చెల్లించాలన్నారు.. రైతు సేవా కేంద్రంలో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బోరు కరెంట్ బిల్లు తో రైతులు వేరుశనగను కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో తాగు నీటి సమస్యను తీర్చండి



అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముక్కడంపల్లి గ్రామంలో నెలకొన్న తాగు నీటి సమస్యను తీర్చాలని గ్రామప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో త్రాగునీరు లేక తాము వ్యవసాయపు బోర్ బావుల నుంచి తాగునీరు తెచ్చుకొంటున్నామని తెలియజేస్తున్నారు.గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాల ని సంబంధిత అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని ముక్కడంపల్లి గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలని ప్రజలు మహిళలు కోరుతున్నారు.

## మడకశిర మున్సిపాలిటీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.



మడకశిర, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త ఈరల కప్ప ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని ఏడవ వార్డులో మంగళవారం మాజీ మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు ఆధ్వర్యంలో నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ తనయుడు జయరాజు, హనుమంతప్ప,నవీన్ కుమార్,రాజు, అభి, వేణు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు .

# అనధికారిక ఫ్లెక్సీల తొలగింపు






**-తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి**
**-నగర కమిషనర్**

**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు హోర్డింగ్ లను నగరపాలక సంస్థ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా మంగళవారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన ప్రాణాలు తీస్తున్న హోర్డింగ్ లు అనే శీర్షికన నగరంలో పెద్ద ఎత్తున కనీసం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన అనేక ఫ్లెక్సీలు హోర్డింగ్ లను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా నగర్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదని ఆయన హెచ్చరించారు. నగరపాలక సంస్థ పరిధిలో తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటికి సంబంధించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# నిమ్మలకుంట తోలు బొమ్మలకు అవార్డుల పంట

- దళవాయి శివమ్మ కు వరించిన ప్రఖ్యాత ' శిల్పగురు' అవార్డు
- శ్రీ విష్ణు చరిత, విశ్వరూప్ హనుమాన్ కు దగ్గిన వైనం
- రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్న దళవాయి శివమ్మ





శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: నిమ్మలకుంట అంటేనే దేశ విదేశీయులకు హస్త కళలు, తోలుబొమ్మలే గుర్తుకు వస్తాయి. ప్రపంచవ్యాప్తంగా నిమ్మలకుంటకు అంతటి ప్రాశస్త్యం ఉంది. ధర్మవరం మండలం నిమ్మలకుంటకు చెందిన తోలుబొమ్మల కళాకారులు తమ హస్త కళా నైపుణ్యంతో జాతీయ అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నారు. అందులోనూ దలవాయి కుటుంబం తమ కళా నైపుణ్యంతో ఎన్నెన్నో అత్యద్భుతాలు సృష్టిస్తూ తమకు ఎవరు సాటి రారని నిరూపిస్తున్నారు. తాజాగా నిమ్మలకుంటకు చెందిన దలవాయి శివమ్మకు ప్రఖ్యాత జాతీయ ' శిల్పగురు' అవార్డు అవార్డు దక్కింది. సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంటకు చెందిన దలవాయి శివమ్మ తాను తయారుచేసిన విష్ణు చరిత మరియు విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మకు గాను ఈ అవార్డు వరించింది. 2023 సంవత్సరానికి గాను శివమ్మ తయారుచేసిన తోలు బొమ్మలు కేంద్ర కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ పంపారు. ఇందు లో ఎన్నో అద్భుత ఘట్టాలు పొందపరచడంతో కద్ర ప్రభుత్వం జాతీయ అవార్డు కింద ' శిల్పగురు' అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును మంగళవారం ఢిల్లీలోనీ విజ్ఞానభవన్ లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఇప్పటికే 2019 లో నేషనల్ అవార్డు విన్నర్, అలాగే పరంపరగత్ అవార్డును అందుకున్నారు. ఈమె కుమారుడు దళవాయి కుళ్ళాయప్ప కూడా తోలు బొమ్మల తయారీలో తమ కళాప్రతిభను చాటుతూ పలు జాతీయ,అంతర్జాతీ అవార్డులు సొంతం చేసుకున్నారు. అంతే కాకుండా వియత్నాం యూనివర్సిటీచే డాక్టరేట్ ను అతి చిన్న వయస్సులోనే గక్కించుకున్నారు. తల్లీ కొడుకులు కళారంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ప్రతి ఏటా అవార్డుల పంట పండిస్తున్నారు.



**పలువురు ప్రశంసలు....**

ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన దలవాయి శివమ్మకు ప్రతిష్టాత్మక శిల్పగురు అవార్డు దక్కించుకోవడం పట్ల పలువురు ప్రశంసించారు. రాష్ట్ర, జిల్లా వ్యాపితంగా అన్ని వర్గాల ప్రజలనుంచి అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

# యువతకు నైపుణ్యాలు జిల్లాకు ఉపాధి అవకాశాలు



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్య సాయి జిల్లాలోని యువతకు నైపుణ్యాలు కల్పిస్తూ తద్వారా ఉపాధి అవకాశాలు అందించడం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో కల స్కిల్ హబ్ సెంటర్లలో యువతకు శిక్షణ,
ప్రతి నియోజకవర్గంలో శిక్షణ కేంద్రాల ఏర్పాటు,
ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలలో 8 నైపుణ్య హబ్‌లు మరియు పార్లమెంటరీ నియోజకవర్గంలో 1 నైపుణ్య కళాశాల స్థాపించి, యువతకు వివిధ రంగాలలో శిక్షణ అందించడం జరిగిందని,(ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన) ఆధారంగా, బ్యూటీ వెల్నెస్, మేనేజ్మెంట్ ఎంట్రప్రెన్యూర్షిప్, , అపారెల్, నిర్మాణం, హెల్త్‌కేర్, ఆటోమోటివ్, ఫార్మసీ వంటి రంగాల్లో శిక్షణ ఇచ్చి, యువతను పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలతో సిద్ధం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించామన్నారు. ఈ శిక్షణ వారికి మంచి ఉద్యోగ అవకాశాలు పొందడంలో సహాయపడిందన్నారు.హిందూపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పెనుగొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బుక్కపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,మడకశిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,
కదిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, హిందూపురం తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో,హిందూపురంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన యువతీ, యువకులు, .Naipunyam.ap.gov.inవెబ్సైట్ ద్వారా , ఆయా నియోజకవర్గంలోని శిక్షణా కేంద్రాలను సంప్రదించడం ద్వారా మరియు 9390176421, 93986 43930 , 9966682246 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరన్నారు. జిల్లా యువత మరింత అవగాహన పెంచుకొని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు.

# చైర్మన్ ఎన్నికకు సర్వం సిద్ధం చేస్తున్న అధికారులు

**ఈ నెల 11న మున్సిపల్ చైర్మన్ ఎన్నిక**
**విధ్వంసాలకు, అసాంఘిక కార్యకలాపాలకు చేపడితే కఠిన చర్యలు**
**ఈ నెల 11న దుర్గంలో 144 సెక్షన్ అమలు చేస్తాం - డిఎస్పి రవిబాబు**




కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో డీఎస్పీ రవిబాబు, ఆర్డిఓ వసంత కుమార్, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన చైర్మన్ ఎన్నికకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో 11వ తేదీన చైర్మన్ ఎన్నికకు, ఇరు పార్టీల కౌన్సిలర్లు 24మంది సభ్యులు, ఎంపీ ఎమ్మెల్యే, ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, వీరితోపాటు కౌన్సిలింగ్ హాల్లోకి ఎవరు రాకూడదని డిఎస్పి రవిబాబు పేర్కొన్నారు. పట్టణంలో ప్రజలు గుంపులు గుంపులుగా, ఉండకూడదని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, విధ్వంసాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని డీఎస్పీ పేర్కొన్నారు. ఏ పార్టీ నాయకులైన రెచ్చగొట్టే విధానం చేయకూడదన్నారు. పట్టణంలో స్పెషల్ పార్టీ, మొబైల్ పార్టీ సివిల్ పోలీసులు ఉంటారన్నారు. పోలీసులకు అధికారులకు ప్రజలు సహకరించి, ఈ నెల 11వ తేదీన జరిగే చైర్మన్ ఎన్నికకు సహకరించాలని ప్రజలకు డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్యాలయానికి దాదాపుగా 200 మీటర్లు దూరంలో ప్రజలు ఉండాలని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు, పరిచే విధంగా చేస్తే, చట్టపరమైన చర్యలు చేపడతామని డిఎస్పి హెచ్చరించారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేష్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జగజ్జీవన్ రాంనగర్ లో స్కూల్ పిల్లల సమక్షంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ 97వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించామని కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేశ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జరిగింది ఈ సందర్భంగా వారు దేశప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పోరాట యోధున్ని కన్న వీరమాత సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అత్తను కోల్పోయి, భర్తను కోల్పోయి దేశం, కుటుంబం సంక్షోబంలో వున్నప్పుడు ఇద్దరి బిడ్డలతో అటు కాంగ్రెస్ పార్టీని దేశాన్ని, కుటుంబాన్ని బరువైన బాధ్యతలను మోస్తూ ఎన్నో సవాళ్లు, ఎన్నో అవమానలను భరిస్తూ పద్మవ్యూహాన్ని చేధించి 2004లో ప్రభుత్వం ఏర్పాటు చేసి, దేశ సమగ్రతను కాపడ్డంకోసం ప్రధానమంత్రి పదవిని కూడ త్యాగం చేసిన త్యాగమూర్తి సోనియా గాంధీయే అన్నారు. 2004 - 2014 వరకు దేశఅభివృద్ధి కోసం



ఉపాధి హామీ, మహిళా బిల్లు, పోలవరం ను జాతీయ ప్రాజెక్టు గా ప్రకటించారు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఎస్సీ, ఎస్టీసబ్ ప్లాన్, భూ పంపిణి, రాజీవ్ యువ కిరణాలుతో యువతకి నైపుణ్య శిక్షణ, ఆధార్ లాంటి ఎన్నో విలువైన సంస్కరణలు చేసి పేద ప్రజలకు న్యాయం చేసిన ఆదర్శమూర్తి సోనియా గాంధీయే అని తెలిపారు.

# సంక్షేమ పథకాలపై రాష్ట్ర ఆహార సంఘ సభ్యుల తనిఖీలు

చెన్నై కొత్తపల్లి: (మేజర్ న్యూస్): మండలంలో రాష్ట్ర ఆహార సంఘ గౌరవ సభ్యురాలు గంజిమలాదేవి శనివారం పలు కీలక సంస్థల్లో సంక్షేమ పథకాల అమలు, నిర్వహణ మరియు పంపిణీ వ్యవస్థలను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆమె ముఖ్యంగా పౌర సరఫరాలు, సామాజిక సంక్షేమం మరియు శిశు సంక్షేమ పథకాలపై దృష్టి సారించారు.గంజిమలాదేవి మొదటగా చెన్నై కొత్తపల్లి గ్రామంలోని సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ స్టోర్ రూమ్, కిచెన్ మరియు డైనింగ్ హాల్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను పూర్తిగా పరిశీలించి, వారి సంక్షేమం దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.తరువాత, ఆమె ఎంఎల్ఎస్ పాయింట్‌కు చేరుకుని, చౌక దుకాణాలకు పంపిణీ అయ్యే బియ్యం, చక్కెర తదితర సరుకుల నిల్వ మరియు పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే, అంగన్వాడీ కేంద్రాలకు అందించే కందిపప్పు, ఆయిల్ మరియు ఇతర పోషకాహార పదార్థాల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి, పంపిణీ విధానాన్ని సమీక్షించారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అక్కడ గర్భిణీ స్త్రీలకు అందించే వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఇచ్చే పోషకాహారం, హాజరు నమోదు మరియు కేంద్రాల నిర్వహణ తదితర అంశాలను ఆమె ప్రత్యక్షంగా



పరిశీలించారు.చివరగా, చౌక దుకాణం (కోడ్: 1236010) ను తనిఖీ చేసి, కార్డుదారుల నుండి వివరాలు సేకరించారు. సరుకుల పంపిణీ, తూకం, నాణ్యత మరియు ధరల వసూళ్లపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, సక్రమంగా సరుకులను అందిస్తున్నారో లేదో అని పరిశీలించారు. ఈ సందర్భంగా పథకాల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులతో పాటు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాల నందు (పీఎం ఎస్ఎంఎ) ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభయాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల గర్భవతులను పరీక్షలు చేసి అందులో హై రిస్క్ ఉన్న గర్భవతులను గుర్తించి వారికి పోషకాహారము ప్రాధాన్యత గురించి, కౌమార దశలో వివాహములు చేసుకోకూడదని, బాల్య వివాహాలు చేసుకుంటేజరిగే పరిణామాలు గురించి వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ కూడా ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు కావడం సురక్షితం అని తెలిపారు. హెచ్ బి, ఆర్ బిఎస్, రక్త పరీక్షలు చేయడం జరిగినది. ప్రతి నెల 9వ తేదీన పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పాటిల్ కొండారెడ్డి ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, సూపర్వైజర్స్, విజయ్ కుమార్, వెంకటరమణ, పద్మావతి, సరోజ, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఆశా వర్కర్ల, గర్భవతులు,పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ నరేంద్ర కుమార్

**నిరుపేద కుటుంబానికి, 50కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎస్ఐ- కృతజ్ఞతలు తెలిపిన పేద దంపతులు**

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండలంలోని బైరసముద్రం గ్రామానికి చెందిన ఎస్సీ ఆనంద్ కుటుంబ సభ్యులను చూసి, పొట్ట గడపని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఎస్సై నరేంద్ర కుమార్, వారి సిబ్బంది సహాయం చేయడానికి ముందుకు వస్తూ, 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఆ నిరుపేద కుటుంబానికి ఎస్ఐ నరేంద్ర కుమార్ వారి సిబ్బంది అండగా నిలబడ్డారు. ఎస్సై వారి సిబ్బందికు ఆనంద్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## రాయదుర్గంలో నేడు కోటి సంతకాల విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా ఉన్న వైసిపి శ్రేణులు నేడు మూడు గంటలకు రాయదుర్గం కేంద్రానికి పెద్ద ఎత్తున చేరుకొని, విజయవంతం చేయాలని బొమ్మనహాల్ మండల కన్వీనర్ ఎల్, రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మనహాల్ మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వైసిపి శ్రేణులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇటీవల నియమించిన వివిధ గ్రామ కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులకు ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా మన వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త, మెట్టు గోవిందరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన కోటి సంతకాల సేకరణ విజయవంతం చేసిన సందర్భంగా వైసిపి శ్రేణులకు అభినందన సభతో పాటు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగునని, కావున ప్రతి వైసిపి కుటుంబ సభ్యుడు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



### రామగిరి ఎంపీపీ

# ఎన్నిక వేళ కీలక పరిణామం..

**కుంటిమద్ది ఎంపీటీసీ సాయిలీల టీడీపీలో చేరుతున్నట్టు ప్రకటన??**

**టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం... అందుకే పార్టీలో చేరుతున్నా.. సాయిలీల**

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి ఎంపీపీ ఎన్నిక వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. గత నాలుగు సార్లు వాయిదా పడ్డ రామగిరి ఎంపీపీ ఎన్నిక ఈనెల 11న నిర్వహిస్తున్నట్టు నోటిఫికేషన్ విడుదలైంది. అయితే గురువారం ఎంపీపీ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో కుంటిమద్దికి చెందిన వైసీపీ ఎంపీటీసీ సాయిలీల ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. తాను టీడీపీలో చేరుతున్నట్టు ఆమె ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు?. గత ఐదేళ్లుగా మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. తాము ప్రజాప్రతినిధులుగా గెలిచినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే పరిటాల సునీత నాయకత్వంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా మండల అభివృద్ధి జరుగుతోందన్నారు. అందుకే వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్టు సాయిలీల తెలిపారు.



## అటల్ ఆశయం మోడీతోనే సుసాధ్యం

**రాష్ట్రవ్యాప్తంగా అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అటల్ ఆశయం మోడీతో సుసాధ్యం పేరుతో భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తలపెట్టిన అటల్ - మోడీ సుపారపాలన యాత్ర రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని భాజపా నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని భాజపా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దగ్గుపాటి సౌభాగ్య మాట్లాడుతూ దివంగత భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా అనంతపురం పట్టణంలో జరిగే ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ, ప్రజాస్వామ్య దిశా నిర్దేశానికి ప్రతీకైనా వాజ్పేయి ఆత్మీయ స్ఫూర్తితో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని అటల్ - మోడీ సు పరిపాలన యాత్రకు కొత్త జవసత్వాలు అందించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.



## విద్యార్థులకు ఉచిత మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ



చెన్నై కొత్తపల్లి: మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చెన్నై కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సుదీర్ఘ అనుభవం మరియు నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా రూపొందించిన ఈ మోడల్ టెస్ట్ పేపర్లను మొత్తం 75 మంది పదవ తరగతి విద్యార్థులకు అందించారు. ఈ టెస్ట్ పేపర్స్ పంపిణీలో బయాలజీ అసిస్టెంట్ నాగరాజు కుమార్తె, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన కుమారి టి. చరిత ప్రత్యేక సహాయం అందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా సామగ్రిని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. ఓబులమ్మ తో పాటు, యుటిఎఫ్ చెన్నై కొత్తపల్లి మండల అధ్యక్షులు సురేష్ యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ అమర్నాథ్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు టెస్ట్ పేపర్లను అందజేశారు.

## బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత

**ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి నిర్మూలన మనందరి బాధ్యతగా భావించాలని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తెలిపారు. మంగళవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి స్థానిక కేజీబీవీ పాఠశాలలో బాలికలకు బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్యవివాహాలతో బాలికల భవిష్యత్తు అంధకారమవుతుందని గుర్తు చేశారు. చదువుకు దూరం కావడంతో పాటు ఎన్నో అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటారని సూచించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప మాట్లాడుతూ బాలికలు కేవలం చదువుపై దృష్టి పెట్టి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. బాలికల్లో విద్యను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, కేజీబీవీ ఎస్ఓ, బోధన సిబ్బంది పాల్గొన్నారు.



## కోటి సంతకాల ప్రతుల ర్యాలీని విజయవంతం చేయండి

### వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రతులను, పార్టీ కార్యాలయానికి పంపుతున్న దృష్ట్యా బుధవారం చేపట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని తన స్వగృహంలో చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళు శివ, జిల్లా అధ్యక్షులు చుంచుల నాగప్పతో కలిసి మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 60 వేల సంతకాల సేకరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రతులను వాహనం ద్వారా జిల్లా కార్యాలయానికి బుధవారం పంపుతున్నట్లు ఆయన వెల్లడించారు. 18 నెలల చంద్రబాబు పాలన ప్రజా కంటకంగా తయారైందని ఆయన అన్నారు. దీంతో ప్రజలు కోటి సంతకాల సేకరణలో స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారన్నారు. ర్యాలీ కార్యక్రమానికి జిల్లా అబ్జర్వర్ నరేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

**కార్పొరేట్ వ్యవస్థకు చంద్రబాబు వత్తాసు :** మెడికల్ కళాశాలలు ఏర్పాటు ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలని, తద్వారా ప్రభుత్వ వైద్యశాలల్లో పోస్టుల భర్తీ చేసి నిరుపేదలకు మంచి వైద్యం అందించాలనేది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయం అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. దీన్ని కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీరుగారుస్తూ కార్పొరేట్ కు వత్తాసు పలుకుతూ ప్రైవేటీకరణ కు జీఓ తేవడం బాధాకరమన్నారు. అలాగే పేదింటి పిల్లలను గొప్ప చదువులు చదివించాలనే తలంపుతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్ది నాణ్యమైన విద్యతో పాటు ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అలాగే రైతుల సంక్షేమం కోసం వైఎస్ జగన్ మోహన్



రెడ్డి రైతుభరోసా కేంద్రం ద్వారా పలురకాలుగా ఆదుకుంటే, చంద్రబాబు మాత్రం ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వకుండా, పూర్తి స్థాయిలో అమ్మఒడి ఇవ్వకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే ఎరువులు, విత్తనాలు సక్రమంగా ఇవ్వకుండా, నానా అవస్థలు పడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను చంద్రబాబు ముంచారని ధ్వజమెత్తారు.

**సంపద సృష్టి పేరుతో దోపిడీ:** సంపద సృష్టిస్తాం, పథకాలు అమలు చేస్తాం, రాష్ట్రాన్ని సంక్షేమానికి చిరునామాగా మారుస్తా, అభివృద్ధి బాట పట్టిస్తా అంటూ ఉత్తర ప్రగల్భాలు పలికిన చంద్రబాబు మాటతప్పారని దుయ్యబట్టారు. హామీలైతే ఇచ్చాం, ఆదాయ మార్గాలు లేక హామీలు ఎలా నెరవేర్చాలో అర్థం కావడం లేదంటూ అసెంబ్లీలో చంద్రబాబు చెప్పడం ఆయన మోసకారి తనానికి నిలువుటద్దం అని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన 6నెలల కాలంలోనే రూ.63 వేల కోట్లు అప్పులు చేశాడని స్వయానా కాగ్ వెల్లడించిందన్నారు. ఊరూరా బెల్టు షాపులు పెట్టించి విచ్చలవిడిగా మద్యం విక్రయం, సహజ వనరుల దోపిడీకి పాల్పడి రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని , ఇదేనా బెల్టు తీయడం అని దెప్పి పొడిచారు. అలాంటి బాబును, దోపిడీకి పాల్పడుతున్న ఆయన అనుచరగణాన్ని నమ్మి తాము మోసపోయామని ఈ 18 నెలల పాలనలో ప్రజలకు అవగతం అయిందన్నారు. కావున నయవంచకుడైన చంద్రబాబును నమ్మవద్దని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్ జి. రామాంజినేయులు, డి.హీరేహాళ్ కన్వీనర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు అంజిరెడ్డి, కౌన్సిలర్ గోవిందరాజులు, యూత్ విభాగం నాయకుడు బాబు, బషీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తి వైయస్ భారతమ్మ

### వైస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్

### అనంతపురం లో ఘనంగా వై యస్ భారతి రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ అధినేత వైయస్ జగ్మోహన్ రెడ్డి సతీమణి మరియు సాక్షి మీడియా చైర్ పర్సన్ వైయస్ భారతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైస్సార్సీపీ సోషల్ మీడియా షేక్ బాబా సలామ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని స్థానిక కమలా నగర్ నందు ఉన్న లి" నిరాశ్రయుల ఆశ్రమం "లి నందు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మేధావుల విభాగం రాష్ట్ర కార్యదర్శి కట్టుబడి తానిషా మరియు వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు గోగుల కైలాష్ భాగ్యస్వామ్యం అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లివైస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ మాట్లాడుతూలి వైయస్ భారతి రెడ్డి సాక్షి మీడియా చైర్ పర్సన్ గా ఉంటూ ప్రతి ఏటా వివిధ రంగాల్లో



రాణిస్తూ ప్రతిభ కలిగిన వారికి లి"సాక్షి ఎక్సలెన్స్ అవార్డు ల"లి పేరిట గుర్తించి వారిని సత్కరించటం గర్వించదగ్గ విషయం అని అలాగే పులివెందుల నగరంలో వేలాది మంది అనాథాలకు ఉచితంగా విద్యను అందించి విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రంలో కొన్ని ముఖ్య నగరాల్లో అనాధ శరణాయాలను నడిపిస్తున్నారు ఇది చాలా హర్షించదగ్గ విషయం అన్నారు , అలాంటి స్ఫూర్తి గల భారతమ్మ పుట్టినరోజు ని అనంతపురం నగరం లో జరిపినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ 9వ వార్షికోత్సవం

**నల్లమాడ మేజర్ న్యూస్ :** పేద ప్రజల అభ్యున్న తి ధ్యేయంగా వారికో సం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ. రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లెల గంగాధర్ పేర్కొన్నారు. నల్లమాడలో ఆ పార్టీ కార్యాలయంలో 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా ఎగరవేసి పార్టీ ఆవిర్భావ వేడు కలను మండల కన్వీనర్ మగ్గం చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాయలసీమ పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి పేద ప్రజల బాగోగుల కోసమే నిరంతరం కృషి చేస్తుం దని నాయకులు పేర్కొన్నారు. రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్ననినాదంతో అన్నారు. ముందుకు నడిచిన పార్టీ అన్నారు రాయలసీమ జిల్లాలలో పేద ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహిం చి ముందు ఉండి భూ సమస్యలతో పాటు పేద ప్రజలకు ఇంటి పట్టాలు హంద్రీనీవా నీటి సాధన కోసం అనేక ప్రాజెక్టుల నిర్మాణాల కోసం తమవంతు కృషి చేసి సాధించి పేద ప్రజల నిలబడడం జరిగిందన్నారు.

అనేక మండలాల్లో నిలువు నీడలేని పేద ప్రజల కోసం పార్టీ ముందు ఉండి ఇంటి పట్టాలు సాధించ డంలో అనేక విజయాలు సాధించిందన్నారు. భవిష్యత్తులో పార్టీ పేద ప్రజల కోసమే నిరంతరం కృషి అయినట్లు నాయకులు తెలిపారు కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 12న వాజ్‌పేయి విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి : రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఈ నెల 12న జరిగే వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు జిల్లా వ్యాప్తంగా తరలిరావాలని, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి విస్తృత ప్రచారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భారత అభివృద్ధి, నవ శకనానికి నాంది పలికిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, అటల్ బీహార్ వాజపేయి, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామీణ సడక్ యోజన, స్వర్ణ చతుర్భుజి, ప్రోఖన్ అణు పరీక్ష, సర్వ శిక్ష అభియాన్, వంటి అనేక పథకాలు చేపట్టి మార్పుకు నాంది పలికారని కొనియాడారు, అదేవిధంగా విమానాశ్రయాలు ఓడరేవులు అభివృద్ధి చేసి భారత అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి విగ్రహావిష్కరణకు, జిల్లాలో పార్టీలకు అతీతంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని, జిల్లా ప్రజలకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.



## లేగ దూడకు హెర్నియా ఆపరేషన్ చేసిన వెటర్నరీ డాక్టర్లు

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు గ్రామానికి చెందిన సన్నన్న కుమారుడు ఎమ్. హనుమంతు అనే రైతుకు చెందిన దున్నపోతు దూడను, పెద్ద దున్నపోతు పొడవడం వల్ల పొట్ట భాగంలో కండ భాగం రంధ్రం పడి పేగులన్ని చర్మం కిందికి రావడం జరిగింది. దూడ తీవ్రమైన నొప్పితో బాధపడుతూ ఉందని రైతు తెలియజేసినప్పుడు గుత్తి పశు వైద్యశాలకు తీసుకువెళ్లి సహాయ సంచలకులు డాక్టర్ భారతి మరియు పెద్ద వడుగూరు పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ దానికి ఆపరేషన్ చేసి హెర్నియా చేసినట్లు తెలియజేసారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నక్కలగుట్ట (చౌడేశ్వరి కాలనీ) లో వైసిపి కార్యకర్త మాల హనుమంతు కుటుంబం మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కారణం గా కుటుంబం మొత్తం గాయపడడం జరిగింది. విషయం తెలుసుకొన్న వైసిపి జిల్లా అధ్యక్షురాలు నియోజకవర్గ ఇన్చార్జ్ ఉషశ్రీ చరణ్ మంగళవారం స్వగృహానికి వెళ్లి మాల హనుమంతు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని ఉషశ్రీ చరణ్ అని తెలుసుకోవడం జరిగింది. తనతో పాటు పార్టీ కూడా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో సోమందేపల్లి మండల ప్రజా ప్రతిని ధులు, మండల వైసిపి నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేతగానిచెరువు, నడింపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం కందిపంటను పరిశీలించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారివిజయభారతి మాట్లాడుతూ ఖరీఫ్లో సాగు చేసిన కంది పంట ప్రస్తుతం కాయదశలో ఉంది.. కాయ ఈగ ఆశించి కాయలోపలే ఉండి గింజను తినేసి చాలా నష్ట పరుస్తుందన్నారు. గింజగట్టి పడే దశలో మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్ లేదా డైమి థోయేట్ 2 ఎం.ఎల్ లేదా ప్రొఫినోపాస్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. మరుకా మచ్చల పురుగు నివారణకు క్లోరో పైరిపాస్ 2 ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. రబీలో సాగు చేసిన, చేసే పంటల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.విజయభారతి, ఏఈవో అలేఖ్య, విఎస్ఏ నరేంద్ర , అంజి ,రామాంజినేయులు రైతులు పాల్గొనడం జరిగింది.

# గిట్టుబాటు ధర అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**- ఏవో వెంకట కుమార్**

అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ : రైతులు పండించిన పంటలకు .. గిట్టుబాటు ధర కల్పించాలని .. అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అనంతపురం రూరల్ మండల వ్యవసాయ అధికారి ఏ. వెంకట్ కుమార్ తెలిపారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల,సోమలదొడ్డి గ్రామంల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సచివాలయాలలో రైతులతో ఏవో వెంకట్ కుమార్ మాట్లాడుతూ పంటల సాగులో తెగులు, చీడపీడల నివారణకు తీసుకుంటున్న సస్యరక్షణ చర్యలను తెలిపారు. మొక్కజొన్న పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు సాగు చేశారని, రైతులకు యూరియా , డిఏపి ఎరువులను ప్రతి రైతుసేవ కేంద్రంలో అందుబాటులో ఉంచుతామని రైతులకు తెలిపారు. గ్రామంలోని రైతులు ప్రతి పంటకు మద్దతు ధరలు ప్రభుత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు ఏవో ను కోరారు. ఏవో స్పందిస్తూ ప్రతి పండించిన పంటకు మద్దతు ధర ఇచ్చే విధంగా ప్రభుత్వానికి



సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు .జిప్సం అందుబాటులో ఉందని, కావలసిన ప్రతి రైతు తీసుకోవాల్సిందిగా రైతులకు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లికార్జున, బ్యాల్ల మురళీకృష్ణ , రెవెన్యూ అధికారి అధికారి రైతు సేవా కేంద్ర సిబ్బంది గంపరాజు, భాగ్యలక్ష్మి,రేషన్ డీలర్ మునిరెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దళిత కుటుంబాలకు అన్యాయం చేస్తే సహించం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పూజారి చెన్నకేశవులు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వంక ఫోరం బోకు భూముల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేసే సహించమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పూజారి చెన్నకేశవులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడు మండలంలోని మరూరు గ్రామంలోనీ ఎస్సీ కాలనీకి ఆనుకొని ఉన్న 1058 ప్రస్తుత సర్వే నెంబర్ లోని వంక పోరంబోకు స్థలంలో కొందరు నాయకులు ఎస్సీలకి ఇళ్లపట్టాలు ఇవ్వాలని రాప్తాడు తహసిల్దార్ అడగగా, ఆయన ఇళ్ల పట్టాలు ఇస్తామనీ చెప్పడంతో వెంటనే అక్కడ ఉన్న కొందరు వంకను జెసిబిలు ట్రాక్టర్లతో మట్టిని తీసుకొచ్చి ఆ వంకను పూడ్చి వేశారన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేయగా... కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తహసీల్దార్ నీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ వంకలో పట్టాలు ఇవ్వద్దండి అని చెప్పిన కూడా తహసీల్దార్ కలెక్టర్ మాట లెక్కచేయకుండా పట్టాలు మంజూరు చేయాలని చూస్తున్నారన్నారు. ఒకవేళ రాప్తాడు తహసిల్దార్ ఇళ్ల పట్టాలు ఇవ్వాలనుకుంటే అనువైన ప్రదేశంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి వంకల్లోనూ వాగుల్లో ఇళ్ల పట్టాలు ఇస్తే వరదలు వచ్చినప్పుడు ఎస్సీ కాలనీ లోకి వర్షపు నీరు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారనీ ప్రశ్నించారు. అవసరమైతే రాప్తాడు ఎమ్మార్వో ఆఫీస్ ముందర దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని చెన్నకేశవులు హెచ్చరించారు.

# 12 న ప్లంబింగ్ కోర్సు నైపుణ్య శిక్షణ కోసం ఎంపిక

**ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ అనంతపురం లో ఉద్యోగ మేళా**

అనంతపురం, మేజర్ న్యూస్, ఈ నెల 12న ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ అనంతపురం లో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ మేళా ను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ వై వి మల్లారెడ్డి తెలిపారు. ఈ నైపుణ్యాభివృద్ధి మేళా నందు ఎంపిక కాబడిన నిరుద్యోగ యువకులకు ఆశీర్వాద్ ప్లంబింగ్ స్కూలు, బెంగళూరు నందు 75 రోజులపాటు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యం కల్పించి, ప్లంబింగ్ కోర్సు నందు అత్యున్నత నైపుణ్య శిక్షణ ఇచ్చి, శిక్షణానంతరం ప్రభుత్వ సర్టిఫికేట్ తోపాటు ఉచిత టూల్ కిట్ కల్పించి, వివిధ సంస్థల యందు ప్లంబర్ గా ఉద్యోగ అవకాశములు కల్పించబడును. ప్లంబింగ్ నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువకులు ఈనెల 12వ తేదీన ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, అనంతపురము నందు నిర్వహిస్తున్న ఎంపిక కార్యక్రమానికి విచ్చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు. ఉద్యోగ మేళా ను ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్ ఉప్పరపల్లి రోడ్డు, ఆర్.డి.టి. స్టేడియం దగ్గర, అనంతపురము నందు నిర్వహించడం జరుగుతుందని వారు వెల్లడించారు. ఈ ఉద్యోగ మేళా నందు పాల్గొను యువత అర్హతలు:లివిద్యార్హత :లి 8వ తరగతి నుండి డిగ్రీ (పాస్ / ఫెయిల్), ఐటిఐ / డిప్లొమా / ఇంజనీరింగ్ (పాస్ / ఫెయిల్ లివయస్సు :లి 18 సం॥ నుండి 40 సం॥ వరకు (యువకులు) అర్హులని తెలిపారు. మరిన్ని వివరములకు ఫోను నెంబర్లు లి77807 52418 సంప్రదించాలని కోరారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెసూమ్ / బయోడేటాతో లి12.12.2025వ తేదీన జాబ్ మేళాకు హాజరుకావలెను.కావున నిరుద్యోగ యువకులు ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

# ఘనంగా శ్రీ దుర్గా హోమం

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ రాయదుర్గం మండలం మల్లాపురం లో వెలసిన శ్రీ ప్రముల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో విశ్వమాత ఆశ్రమంలో ఏర్పాటు చేసిన యజ్ఞ మంటపంలో మంగళవారం నిర్వహించిన శ్రీ దుర్గా మాత హోమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సపరివార దేవతలకు ఉదయము ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వరంలో సుప్రభాత సేవ పుష్పాలంకరణ గావించారు అనంతరం విశ్వమాత ఆశ్రయం లో శ్రీ దుర్గా మాత హోమాన్ని నిర్వహించారు పూర్ణహుతి మహమంగళ హారతి తీర్థ ప్రసాద్ వినియోగం గావించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి ఎం తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు ధర్మన్న కోశాధికారులు జివిన్ నరసింహులు ఎస్ ఆర్ ఎస్ సత్యనారాయణ కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్ అకౌంటెంట్ వెంకటేశులు సభ్యులు గుర్నాథ్ రెడ్డి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి తోపాటు రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ జయన్నకు పాల్గొన్నారు.



# వ్యక్తి దారుణ హత్య

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఓరువాయి గ్రామంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. మృతుని బంధువుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్సై మక్బూల్ బాషా తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు.డీఎస్పీ శివ నారాయణస్వామి. సీఐ నాగేంద్రబాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని ఓరువాయి గ్రామ శివారులో యల్లప్ప నివాసంలో బేల్దారి గా పనిచేస్తున్న కుమ్మర వాండ్లపల్లికి చెందిన చలపతిని ఇదే గ్రామా నికి చెందిన వెంకట రమణ మంగళవారం ఉదయం కొడవలితో గుర్తుతెలియని వ్యక్తులు నరికి హత్య మార్చారని, మద్దాయి భార్యతో మృతుని కి ఉన్న వివాహేతర సంబంధం కారణమన్నారు. మృతుని భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# కుంటుమారమ్మకు ప్రత్యేక పూజలు

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన వెలసిన కుంటూ మారమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజామున అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం తైలాభిషేకం గంగాభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు అనంతరం పూజలు నిర్వహించే మహా మంగళారతులు అందించి భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారికి దర్శించుకునేందుకు కర్ణాటక కు సంబంధించి చుట్టుపక్కల గ్రామాల నుండి బళ్ళారి నగరం నుండి రాయదుర్గం పట్టణం నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు



# విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టును ఖండించిన విద్యార్థి భాగం రాష్ట ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి

కూడేరు మేజర్ న్యూస్:– విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టును ఖండించిన విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి విద్యార్థి భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి ఈ సందర్భంగా వారు విలేకరుల తో మాట్లాడుతూ..నిన్నటి రోజున విజయవాడలో విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది త్రైమార్షికాలకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మరియు వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేసినందుకు కూటమి ప్రభుత్వం విద్యార్థి నాయకులలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి గారిని జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర తో పాటు మరికొందరు నాయకులను అరెస్టు చేసి విజయవాడలోని పలు స్టేషన్లు తిప్పడమే కాకుండా విద్యార్థి నాయకులను టెర్రరిస్టులుగా చూస్తున్న భూతం ప్రభుత్వం రాత్రి ఒంటిగంట సమయంలో కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు ఇవన్నీ స్టేషన్ బెల్ సెక్షన్లు అని చెప్పిన కోర్టులో సైతం మేనేజ్ చేసి కచ్చితంగా ఒకరినైనా రిమాండ్కు తరలించాలా అని రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య గారిని డిమాండ్కు తరలించడం జరిగింది ఇలా ఉద్యమాలను చూస్తే వైయస్సార్ విద్యార్థి భాగం భయపడే ప్రసక్తి లేదని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసేంతవరకు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పోరాడుతూనే ఉంటామని ఇలాంటి అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదని హెచ్చరించారు



# మరుట్ల ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్న మండల విద్యాధికారి

**మండలంలో మొదటి స్థానం రావడానికి కృషి**

కూడేరు మేజర్ న్యూస్:– మ రుట్ల ఉన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి టు సాయికృష్ణ సందర్శించి మరుట్ల ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్నాడు ఈ సందర్భంగా ఈ సందర్భంగా పదో తరగతి బోధించు ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. గతంలో మరుట్ల ఉన్నత పాఠశాలలో చివర్లో ఉండటంవల్ల నేను ఈ పాఠశాలను దత్తత తీసుకొని మండలంలో మొదటి స్థానంలో రావడానికి అందురు కలిసిమెలిసి ప్రయత్నం చేయాలని తెలియచేయడమైనది అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి మోటివేట్ చేస్తూ వారికి ప్రోస్తాకరమైన విషయాలు తెలియచేయడమైనది. విద్యార్థులు వారానికి ఒకసారి ఇంటి వద్దకు వస్తానని బాగా చదువుకోవాలని కోరడమైనది.



# మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం

**నీరగంటి తలారి లావణ్య**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం పరిధిలో గోనబావి గ్రామానికి చెందిన నీరగంటి తలారి లావణ్య అనునిత్యం సమాజ సేవల్లో ముందుండే మరోసారి వాల్మీకులపై గౌరవాన్ని , అభిమానాన్ని చాటుకున్నారు.హిరేహాల్ మండలంలోని దొడగట్ట గ్రామంలో ప్రతిష్టాపన చేయబోతున్న మహర్షి వాల్మీకి విగ్రహానికి 10116 పదివేల నూటపదహార్లు విరాళంగా అందజేశారు.

# 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలంలో 12 పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 600 మంది విద్యార్థులకు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 48,000 రూపాయల విలువ చేసే స్టడీ మెటీరియల్ ను పంపిణీ చెయ్యడం జరిగింది. స్టడీ మెటీరియల్ ను ఎమ్మార్వో ఈశ్వరమ్మ, ఎంఈఓ శ్రీధర్, శెట్టూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఆవిష్కరించారు. రాష్ట్రంలోనే అత్యంత నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రతి సంవత్సరం ఈ స్టడీ మెటీరియల్ నుండి 70 – 80 మార్కులకు ప్రశ్నలకు వస్తున్నాయని, పిల్లలు ఈ మెటీరియల్ ను చక్కగా ఉపయోగించుకుని మంచి మార్కులతో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి అబ్దుల్ వహాబ్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబెర్ ఓబులేష్, మండల అధ్యక్షులు రాజన్న, ప్రధాన కార్యదర్శి అజయ్, కోశాధికారి వెంకటేషులు, యు టి ఎఫ్ సీనియర్ నాయకులు తిప్పేస్వామి, ఈరన్న, మారెప్ప, తిమ్మరాయుడు, చిరంజీవి, ఆర్ మహేష్, వెంకటేషులు, మంజునాథ, వన్నప్ప, వీరఓబులు మరియు మండలంలోని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 16దివ్యాంగుల

# ఉజ్వల భవిష్యత్తుకు రెయిన్బో పథకం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆత్మాభిమానం, ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన ఇతరులతో సమానంగా జీవించాలన్న దివ్యాంగుల చిరకాల వాంఛ తీరేలా కూటమి ప్రభుత్వం నూతనంగా రెయిన్బో కార్యక్రమాన్ని చేపట్టిందని తెలుగుదేశం పార్టీ కృష్ణ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి వారి భవిత భవిష్యత్తు కోసం రెయిన్బో పథకాన్ని ప్రకటించడానికి పురస్కరించుకొని మంగళవారం స్థానిక బస్సు షెల్టర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాన్ని ఆవిష్కరించి పాలాభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వైకల్యం శాపంగా భావించి ఇతరులపై ఆధార పడుతూ దుర్భర జీవనం సాగిస్తున్న దివ్యాంగుల సమగ్ర అభివృద్ధి కోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నూతనంగా రెయిన్బో కార్యక్ర మాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం, దివ్యాంగుల పింఛన్ సొమ్ము పెంపు చేపట్టడం జరిగిందన్నారు. దివ్యాంగుల ఉజ్వల భవిష్యత్తు , స్వయం ఉపాధి కల్పనకు కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున రుణాల మంజూరు, విద్యుత్ ద్వారా సమాజంలో దివ్యాంగులు ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆశయంతో ఆధునిక సాంకేతిక పరికరాల, బోధన, కార్పొరేట్ స్థాయిలో ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు, వాటి నిర్వహణకు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఏర్పాటు, మానసిక శారీరక వికాసానికి క్రీడా ప్రాంగణాలు, వారి అవసరాల నిమిత్తం దివ్యాంగ భవనాలు, స్థానిక సంస్థలు, రాజకీయాలలో నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత, ప్రత్యేక రిక్రూట్మెంట్లు, వారికి అవసరమైన ఉపకరణాలు, వారి పాఠశాలల నవీకరణ, భవిత ద్వారా ప్రత్యేక శిక్షణలు, వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు, నాయకులు నారాయణస్వామి, అశోక్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌పై

# అవాస్తవాలు సహించమని హెచ్చరిక



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్‌కుమార్ వైఎస్సా ర్సీపీ కదిరి ఇన్‌చార్జ్ మక్బూల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పు బట్టారు. ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు గౌరవించకుండా అవాస్తవ ప్రచారం తో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల తీర్పుతో ఏర్పడిందని, దానిని ఈవీఎం ట్యాంపరింగ్ తో అనుసంధా నించడం పూర్తిగా నిరాధారమని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చినప్పుడు ఎవరూ ఈవీఎంలపై అనుమానాలు వ్యక్త పరచలేదు. ఇప్పుడు ఓటమి వచ్చిన తర్వాత ఈవీఎంలను లక్ష్యంగా చేసుకోవడం వాస్తవాలను వక్రీకరించే చర్య అని అన్నారు.గత 25 సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజాసేవలో ఉన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌పై డి.డి కేసులు ఉన్నా యంటూ కల్పిత కథలు సృష్టించడం తగదని హెచ్చరించారు.అలాంటి అవాస్తవాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు అని ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు.

## డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపేందుకు

# తరలి వెళ్లిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తో మాటామంతి కార్యక్రమం బుధవారం గుంటూరులో పంచాయతీ రాజ్ శాఖ యూనియన్ అధికారులు ఆ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో వివిధ కేటగిరీలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎంపీడీవోలకుఎంపీడీవోలుగా, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నత కల్పించిన సందర్భంగా ఆయనను కలిసి ఆయనతో మాట మంతి నిర్వహించి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడానికి తరలి వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట నాయుడు, హిదయతుల్లా, ప్రవీణ్ బాబు, శ్రీధర్ రావు, అశోక్ బాబు, నరసింహారెడ్డి, మహమ్మద్ రఫీ, బాబా ఫక్రుద్దీన్, సర్దార్ వలి, వివిధ మండలాల నుంచి పంచాయతీ కార్యదర్శులు తదితరులు తరలి వెళ్లారు.

# -స్నేహితుల మధ్య గొడవ.. రాళ్లతో కొట్టిమరీ బావిలోకి తోసేశారు

**-బావిలో ఉన్న శవంబయటకు తీసే ప్రయత్నం చేస్తున్న పోలీసులు**

**-ఆలస్యంగా వెలుగుచూసిన హత్య**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** బుక్కరాయసముద్రంమేజర్ పంచాయతీ వీరభద్ర కాలనీకి చెందిన సిపిఐ మాజీ కాలనీ సెక్రెటరీ ఆంజనేయులు(లేట్) భార్య జయమ్మ కుమారుడు సాయిచరణ్(20)తాడిపత్రి బుగ్గ కు చెందిన సంతోష్ స్నేహితులు.పాతూరు కాయగూరల మార్కెట్లో హమాలీలుగా పనిచేస్తున్నారు..గత బుధవారం అయ్యప్ప స్వామి మాల ధారణ వేసి, 6వ తేదీ శనివారం అదే కాలనీకి చెందిన స్నేహితుడు ధన్ రాజ్ ద్విచక్ర వాహనంపై రెడ్డిపల్లి గ్రామ సమీపాన ఉన్న బావి వద్ద కు స్నానానికి వెళ్లారు.సాయి చరణ్, సంతోష్ మధ్య మనస్పర్ధలతో గొడవ ప్రారంభమైంది. గొడవ పెద్దదై ఒకరి మాలను ఒకరు తెంపుకున్నారు. స్నానానికి దిగిన సాయి చరణ్ ను సంతోష్ రాళ్లతో విచక్షణారహితంగా కొట్టడంతో మోహం,కళ్ళు చిట్లిపోయాయి.అధిక రక్తస్రావంతో విగత జీవిగా పడి ఉన్న సాయి చరణ్ ను నీళ్లలో వదిలేసి,అక్కడ నుండి సంతోష్,ధనరాజ్ వాహనంపై వెళ్లిపోయారు.విషయం బయటకు చెబితే చంపేస్తానని సంతోష్, ధన్ రాజును బెదిరించాడు.మృతుని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది.వీరభద్ర కాలనీలో ఉన్న ఇద్దరు స్నేహితుల్ని నిన్న రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అర్జీదారుడు ఫిర్యాదు మేరకు ఆర్డీవో వసంత బాబు పరిశీలన

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఒంటారెడ్డి పల్లి గ్రామంలో పిజిఆర్ఎస్ లో రెవెన్యూ అధికారులకు ఆ గ్రామంలో పొలానికి వెళ్లే దారి సమస్య ఉందని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల యొక్క విషయంపై ఆర్డీవో వసంత్ బాబు, వంటా రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం తహసీల్దార్ బాలకృష్ణ, వీఆర్వోలు రెవెన్యూ అధికారులు పరిశీలించారు.

# పేకాట స్థావరంపై దాడి

## రూ.39500లు నగదు, 3 సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం, 52పేకముక్కలు స్వాధీనం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ, రాయదుర్గం రూరల్ సీఐ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించామని ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మనహాల్ ఎస్సై నబీరసూల్ కు అందిన సమాచారము మేరకు తమ సిబ్బందితో కలిసి దర్గాహొన్నూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.39500లు నగదును, మూడు సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం, 52 పేక ముక్కలు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో పారిపోయిన బోయ హనుమంతు, బోయ కదవలయ్య, మరే గౌడ, మల్లాపురం వెంకటేష్, గుండ్లపల్లి జానీ, మాల్యం గ్రామం అంజి, బసప్ప గోవిందవాడ గ్రామానికి చెందిన వ్యక్తులను అరెస్టు చేయవలసి ఉందన్నారు.

# ఉల్లాస్ అక్షర ఆంధ్ర పై శిక్షణా కార్యక్రమం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు మంగళవారం మండల విద్యాధికారి జిలాన్ భాష ఆధ్వర్యంలో ఉల్లాస అక్షర ఆంధ్రపై వాలంటీర్ల కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో 1907 మంది నిరక్షరాస్యులను గుర్తించారని, డిఆర్డిఏ ద్వారా సహకారంతో ఫిబ్రవరి 2026 వరకు శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం మార్చిలో ఎఫ్ ఎల్ ఎన్ ఏ పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత అయిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం భారతి, సిడిపిఓ గాయత్రి, ఏపీవో మధుసూదన్ రెడ్డి, ఏటీఎం భారతి, అమృత మండలి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ముని రత్నమ్మ కార్యదర్శి విమలమ్మ , సిసి లు, అకౌంటెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు యానిమేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా మండల స్థాయి అధికారులను కలసిన బిజెపి అధ్యక్షులు శ్రీనివాసులు



**చిలమత్తూరు మేజర్ న్యూస్: -** స్థానిక మండల బిజెపి నూతన అధ్యక్షులు బి శ్రీనివాసులు మంగళవారం చిలమత్తూరు లోని మండల కాంప్లెక్స్ అధికారులను మరియదపూర్వకంగా కలవడం జరిగింది. రిజిస్ట్రార్ ఆఫీసర్ అలాగే మండల ఎమ్మార్వో అసిస్టెంట్ , ఎంపీడీవో అసిస్టెంట్ ఆఫీసర్ , వెలుగు కార్యాలయం అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల ఉపాధ్యక్షులు టి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి చౌలూరు చంద్రశేఖర్, గిరిజన మోర్చా అధ్యక్షురాలు ఎం వెంకటరత్నమ్మ, సీనియర్ నాయకురాలు హసీనా, బీజేపీ సీనియర్ నాయకులు పూజారి హంపన్న, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేయి క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల



కూడేరు మేజర్ న్యూస్:- పీఏబీఆర్ కుడికాలువకు గండి పడడం తో ఆ నీటిని డ్యాం గేట్లు ఎత్తివేసి వేయి క్యూసెక్కులను ఎంపీ ఆర్ కు పంపుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలోకి 800 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఐదు టీఎంసీల నీటిని నిలువ ఉండడం వల్ల అంతకుమించి నీరు పెట్టలేని పరిస్థితి ఏర్పడింది దీంతో కచ్చితంగా కిందకి విడుదల చేయాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు తెలిపారు.

## జీవితమంతా కమ్యూనిస్టు సిద్ధాంతాలతో బ్రతికిన వ్యక్తి వడ్ల మల్లికార్జున

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జీవితం మొత్తం కమ్యూనిస్టు సిద్ధాంతాలతో.. నిబద్ధతతో బ్రతికిన వ్యక్తి వడ్ల మల్లికార్జున అని మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు, సీనియర్ జర్నలిస్టు వడ్ల మల్లికార్జున ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు తిరుపతయ్య, వికె రంగారెడ్డి అధ్యక్షతన అనంతపురం సర్వజన వద్ద పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వసుపత్రి వద్ద వడ్లమల్లికార్జున చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఒక మారు మూల గ్రామం నుంచి వచ్చి..విద్యార్థులు, ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి వ్యక్తి వడ్ల మల్లికార్జున అన్నారు. ఏఐఎస్ఎఫ్ లో అనేక ఉద్యమాలు చేయడమే కాకుండా ప్రజా గాయకుడిగా ఎంతో మందిని కదిలించారన్నారు. జర్నలిస్టుగా కూడా సుదీర్ఘకాలం పని చేశారన్నారు. ఒక ఎమ్మెల్యే పీఏగా పని చేసి కూడా సెంటు



భూమి సంపాదించుకోలేదన్నారు. జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేసిన వడ్ల మల్లికార్జున నేటి తరానికి కచ్చితంగా స్ఫూర్తిగా నిలుస్తారన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పతకమూరు నాగరాజు, శంకర్ రెడ్డి, ప్రొఫెసర్ పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్,అజయ్ కుమార్, అల్లాబకష్, రమేష్, దస్తగిరి,అప్పస్వామి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జర్నలిస్టు రేపటి రామాంజనేయులు, లాయర్ ఉమాపతి,లక్ష్మీనారాయణ, శివ, చంద్రమోహనరెడ్డి, రామానాయుడు మల్లీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి

తాడిమర్రి నరేంద్ర జన్మదిన వేడుకలు అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తాడిమర్రి నరేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ నగర్ లోని



సీతారామయ్య స్వామి దేవాలయం వద్ద అత్యంత వైభవంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో లబ్బే రాఘవ, వైసీపీఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైసిపి నాయకులు నరేష్, నాగ యువజన విభాగం జిల్లా కార్యదర్శి హిదైతుల్లా, జగ్గు, పెద్ద, గణేష్, పవన్, బాలాజీ వంశీ అంకితేజ దేవేంద్ర రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో రోడ్డు వెడల్పుకు మార్కింగ్

**కుందుర్పి( మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన కుందుర్పిలో 60 అడుగుల మేరకు రోడ్డుతొలగింపు మార్కింగ్ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. రోడ్లు భవనాల మండల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక బ్యాంక్ సర్కిల్ నుండి ప్రధాన వీధిలలో ఉన్న రోడ్డు సెంటర్ నుండి 30 అడుగులమేర మొత్తం 60అడుగుల రోడ్డు వెడల్పోయేందుకు గుర్తులు వేశారు. మండలకేంద్రంలో డ్రైనేజీవ్యవస్థ లేకపోవడంతో డ్రైనేజీ నీటిని రోడ్డుపైకి వదలడం,ప్రధానరహదారిపై అడ్డదిడ్డంగా ద్విచక్ర వాహనాలు పెట్టడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగాఉండటం వల్ల రోడ్డ వెడల్పు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది అన్నారు. గతంలోఆక్రమణలు తొలగించిన సంగతి తెలిసిందే అయితే చాలామంది ప్రధాన రహదారులలో తమ ఇండ్ల ముందు కొంత ఆక్రమించుకోవడం మరికొంత మట్టి చేసుకోవటం దానికి తోడుగా ద్విచక్ర వాహనాలు అడ్డంగా వదలడం వల్ల ట్రాఫిక్ సమస్య చాలాతీవ్రంగా మారిందన్నారు.గతంలో కూడా కుందుర్పి ప్రధాన రహదారి వెడల్పు,డ్రైనేజీకి



సంబంధించి 3.5 కోట్లకు ప్రతిపాదనలు పంపటంజ జరిగిందని అది ప్రభుత్వపరిధిలో ఉంది అన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రాబోయే కాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేసి మధ్యలో డివైడర్లు వేసేందుకు 60 అడుగులరోడ్డు వెడల్పు కు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. మండలకేంద్రానికి ఇంత పెద్ద వెడల్పురోడ్ అవసరమా అంటు విమర్శలు వినబడుతున్నాయి.

## గుండుమల కేజీబీవీ పాఠశాలలను తనిఖీ చేసిన అధికారులు

**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని గుండుమల గ్రామంలో ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాలను మంగళవారం జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ దేవరాజు,డీఈఈ చిదంబరం,



ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య,ఈ ఈ జయరాములు, ఏఈ రాజశేఖర్ కలిసి కేజీబీవీ పాఠశాల ను తనిఖీ చేయడంతో విద్యార్థినిలు పలు సమస్యలను అధికారులకు వివరించారు. 250 మంది విద్యార్థినిలకు గాను రెండు స్థానపు గదులు ఉన్నాయని మెరుగైన వసతులు లేవని విద్యార్థినిలు తెలిపారు. తదనంతరం అదనపు స్నానపు గదులకు ఏర్పాటుకు తక్షణ చర్యగా అధికారులు స్నానపు గదుల ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరసయ్య,డీ ఈ ఈ చిదంబరం, ఈ ఈ జయరాం,ఏ ఈ రాజశేఖర్, వీఆర్వో అనిత,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యానిమేటర్ల విజన్ బిల్డింగ్ పై శిక్షణ తరగతులు ప్రారంభం

**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 09:** మండల కేంద్రంలోని స్థానిక హేమ మండల సమాఖ్య కార్యాలయంలో హేమ మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాతమ్మ, ఉపాధ్యక్షురాలు సుమ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు ఉపాధ్యక్షురాలకు , యానిమేటర్లకు విజన్



బిల్డింగ్ పై ,శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా డి పి యం ఫైనాన్స్ అధికారి రామిరెడ్డి, ఐబి డీపీఎం సత్యనారాయణ ,ఏపీఎం ముత్యాలప్ప, ముఖ్య అతిథులుగా పాల్గొని విజన్ బిల్డింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న యానిమేటర్లకు వివో లకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఏపీఎం ముత్యాలప్ప తెలిపారు. అదేవిధంగా 2025 26, 2027 సంవత్సరంలో ఆర్థిక కార్యకలాపాలం ఎలా నిర్వహించాలని దానిపై విజన్ బిల్డింగ్ అని కార్యక్రమం పై శిక్షణ తరగతులు నిర్వహించామని ఐకెపి ఏపిఎం ముత్యాలప్ప తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో సిసి భాస్కర్, వీరేష్ నాగరాజు గోపాల్, ఎఫ్ పి ఓ శ్రీనివాసులు, అకౌంటెంట్లు వరలక్ష్మి కెంచమ్మా, గ్రామైక్య సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డీడీఅమిత్ నిర్వహించే కేంద్ర సహకార మంత్రిత్వశాఖకు..

### హిందీ సలహాదారుడుగా హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి నియామకం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** కేంద్ర ప్రభుత్వంలో అమిత్ నిర్వహించే కేంద్ర సహకార మంత్రిత్వ శాఖకు హిందీ సలహాదారుడిగా హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి నియామకం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా



ఎస్.గైబువల్లి మాట్లాడుతూ తన 18 సంవత్సరాల వయస్సు నుండి హిందీ భాషా ప్రచారంలో విశేష కృషి చేయడం, హిందీ భాషాభివృద్ధికు సంబంధించి తెలుగు రాష్ట్రాలలో అనేక కార్యక్రమములు నిర్వహించడం, హిందీ భాషా సమస్యల మీద ఎప్పటికప్పుడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కార దిశగా పని చేశారు. తనకు హిందీ భాషపై ఉన్న నిబద్ధతను, ప్రేమను గుర్తించి కేంద్ర సహకార మంత్రిత్వశాఖకు సలహాదారుడిగా నియమించినందుకు కేంద్ర హెంశాఖా మంత్రి, సహకార మంత్రి అయిన అమిత్ షా కి, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖలో హిందీ భాషాభివృద్ధికు మరింత బలంగా ఉత్సాహంగా పనిచేస్తానని, కేంద్ర సహకారమంత్రిత్వ శాఖ హిందీ సలహాకార సమితిలో అధ్యక్షుడిగా కేంద్ర హెంశాఖా మంత్రి, సహకార మంత్రి అమిత్, సభ్యులుగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులైన క్రిష్ణ పాల్ గుర్జర్, మురళీధర్ మోహల్ ముగ్గురు రాజ్యసభ సభ్యులు, ముగ్గురు లోక్సభ సభ్యులు, కేంద్ర సహకార మంత్రిత్వశాఖ, రాజ్భాషా విభాగం నామినేట్ చేసిన వారు ముగ్గురు, కేంద్ర సహగార మంత్రిత్వశాఖ సెక్రటరీ, అడిషనల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు సభ్యులుగా వుంటారని తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ప్రముఖులు, హిందీ భాషాభిమానులు ఎస్.గైబువల్లి కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎస్. గైబువల్లి నియామకం తెలుగు వారికి దక్కిన అరుదైన గౌరవమని అభివర్ణించారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. నగరంలో అంబేద్కర్ విగ్రహం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా, ఇలాంటి అనేక అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు. ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చాలామంది ప్రజాప్రతినిధులు గతంలో తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పనిచేసే



విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయాన్ని మీరు మర్చిపోయారా అని ప్రశ్నించారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు, బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు. ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్కులర్ ఎవరికోసం ఎవరి బాగో కోసం తీసుకువచ్చారు తెలపాలని డిమాండ్ చేశారు.. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఇంకా ప్రారంభం మాత్రమే రానున్న రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్కులర్ రద్దు చేసే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుళ్లాయిస్వామి, యనమల నరేష్, గిరి, వీరేంద్ర ప్రసాద్, వేమన, సురేష్ యాదవ్, టిపి రామన్న, అబ్దుల్ ఆలం, కేశవ కుమార్, నరసింహ,అనిల్ కుమార్, హనుమంతు రాయుడు, ఓబులేష్ వినోద్, భీమేష్ ప్రతిభా భారతి చరణ్ చందు మంజు ఉమా మహేష్ శివ విజయ్, హిరణ్య, రోహిత్ సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పి.డి.ఎస్ రైస్ పట్టివేత

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అక్రమంగా భారీగా నిలువచేసిన (పిడిఎస్ )ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. రూరల్ పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని చిన్న పొలమడ గ్రామంలో చాపగల్లు గంగాధర్ అనే వ్యక్తి ఇంట్లో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా అక్రమంగా నిలువచేసిన 180 పిడిఎఫ్ రైస్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

### నిజాయితీ రాజకీయాలకు

# వాజ్ పేయి ఆదర్శం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నిజాయితీ రాజకీయాలకు మాజీ ప్రధాని ,దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి ఆదర్శమని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెల 12న గుత్తి రోడ్డులో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ పోస్టర్లను బిజెపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి ప్రపంచ రాజకీయా నాయకులలో ముఖ్యులని , ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశ ప్రజలకు అంత్యోదయ పథకం కింద ఉచిత బియ్యం ఇవ్వడం, గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి గ్రామానికి రోడ్లు , సర్వ శిక్ష అభియాన్ ద్వారా పౌష్టికాహారంపై ప్రవేశపెట్టారని కొనియాడారు. ముఖ్యంగా సైనిక రంగంలో అనేక మార్పులు తీసుకురావడం, కార్గిల్ యుద్ధ సమయంలో ఆర్మీ సైనికులకు తోడుగా ఉండి ప్రపంచానికి



భారతదేశ సత్తా చూపించడంలో , అనేక రంగాలలో మార్పులు తీసుకొచ్చిన అటల్ బిహారీ వాజ్ పాయ్ అని కొనియాడారు. అలాంటి మహనీయుని విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, బిజెపి కేంద్ర, రాష్ట్ర నేతలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున హాజరవుతారని, ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రజలు తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య , అల్లాడి రామచంద్రయ్య , వసుంధర దేవి, కిరణ్ గౌడ్ లలిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి లు అశోక్ రెడ్డి,ఆంజినేయులు,శ్రీదేవి, ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్,నాగరాజు,మారుతి గోవింద్ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### మోదీ సుపరిపాలన బస్సు యాత్రను

# విజయవంతం చేయండి

### -మాజీ ఎమ్మెల్యే మిట్టా పార్థసారది, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్

**కదిరి, మేజర్ న్యూస్ :** ఈనెల 11 నుంచి 25వ తేదీ వరకు అటల్ – మోది సుపరిపాలన బస్సు యాత్ర చేపడుతున్నామని, బుధవారం సాయంత్రం పట్టణంలోని ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద రథం పూజ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మిట్టా పార్థసారథి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్ మాట్లాడారు. అటల్ – మోదీ సూపరి పాలన బస్సు యాత్ర ఈనెల 11 నుంచి 25 తేదీ వరకు 14 రోజుల పాటు అటల్ మోది సుపరిపాలన బస్సు యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. వరకు



జరుగుతుంది. బిజెపి శ్రేణులు, ఎన్డీఏ కూటమి నేతలు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ సామల కేశవరెడ్డి, పట్టణ అధ్యక్షులు పిట్ల రామకృష్ణ గారు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమీవుల్లా, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాదిక్ భాషా,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు కృష్ణవేణమ్మ ,ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు ముచ్చుకోట్ల గోవర్ధన్, ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మూడే గణేష్ నాయక్, జిల్లా ఓబీసీ నాయకులు జరిపిటి శంకర, బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 11న సిపిఐ శత వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సిపిఐ శత వార్షికోత్సవ సభ ఈనెల 11న నగరంలోని లలిత కళాపరిషత్ లో నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున పేర్కొన్నారు.మంగళవారం నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సి.రాజు అధ్యక్షతన అనంతపురం రూరల్ మండల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 11న అనంతపురంలోని లలిత కళాపరిషత్తులో జరుగు సిపిఐ ఆవిర్భావ 100 సంవత్సరాల వేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్,కమ్యూనిస్ట్ పార్టీ కోసం కష్టపడి ప్రాణాలు అర్పించిన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొంటారని తెలిపారు. సిపిఐ 100 సంవత్సరాలలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన



నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మత ఉన్మాద విధానాలను ఎండగట్టింది అన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల శివాయి జమ భూమి పేదలకు పంచింది అన్నారు. భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు భూమిని పంచిన ఘనత సిపిఐది ఉన్నారు. సాగునీరు, తాగునీరు కోసం సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, కృష్ణ జలాలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా, అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. నివేశన స్థలాలు, పక్కా ఇళ్ల కోసం అనేక ఉద్యమాలు నిర్మించడమే గాక వేలాది మందికి గుడిసెలు వేయించి ఆశ్రయం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ఎం. రమేష్, నాయకులు పోతులయ్య, వైఎల్ రామాంజనేయులు, జి.నరేష్,దుర్గ ప్రసాద్, శ్రీకాంత్, రాకెట్ల రాము, ధనుంజయ, జి..శారద, శాఖ కార్యదర్శులు రెడ్డెప్ప, కుళ్లాయప్ప, మహేష్, నారాయణస్వామి, యుగేందర్, రామాంజినేయులు,నగేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### తెదేపా కూటమి ప్రభుత్వంలో

# గ్రామాల అభివృద్ధి

### -గంగలకుంట చెరువుకు త్వరలోనే నీరు అందిస్తాం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** తెదేపా కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని , గంగలకుంట చెరువుకు త్వరలోనే హంద్రీనీవా జలాలు అందిస్తామని మండల కన్వీనర్ పంపు కొండప్ప మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట అన్నారు . మంగళవారం గంగలకుంట చెరువుకు నీరు అందించేందుకు లింగనపల్లి వద్ద జరుగుతున్న పిల్ల కాలువ పనులను మండల తెదేపా నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో హంగు ఆర్భాటాలతోనే ఐదు సంవత్సరాల కాలం వెళ్లదీశారని గంగలకుంట చెరువుకు 5 సంవత్సరాలలో ఒక్క సంవత్సరం మాత్రమే నీరు అందించి వైకాపా నాయకులు చేతులు దులుపుకున్నారన్నారు నేడు ఎమ్మెల్యే పరిటాల



సునీత అధ్యక్షతన మండల ఇన్చార్జి ధర్మారపు మురళి ఆధ్వర్యంలో బొమ్మేపర్తి నుండి లింగనపల్లి రాప్తాడు పొలాల మీదుగా పిల్ల కాలువలు తీసి గంగలకుంట చెరువుకు నీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయి అన్నారు గంగలకుంట ప్రజలకు ఎమ్మెల్యే పంటల సునీత హామీ ఇచ్చిన విధంగా త్వరలోనే హంద్రీనీవా జలాలు అందిస్తారని దీని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు బీడు భూములు సాగులోకి తెచ్చుకోవాలన్నారు . రైతుల అభివృద్ధికై తెదేపా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాడిని రైతుల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## పెద్దమ్మ తల్లికి ఘనంగా రెండో వారం పూజ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేకులకుంట లో ప్రతిష్ఠించిన పెద్దమ్మ తల్లికి ఘనంగా వారం పూజ నిర్వహించారు. పెద్దమ్మ తల్లి మూల విరాట్ను ప్రతిష్ఠించిన తర్వాత ప్రతి మంగళవారం వారం పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా రెండోవారం పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో వారం పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తాత్కాలిక హుండీల ద్వారా రూ.10.87లక్షల ఆదాయం

**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన జిల్లేడగుంట శ్రీ ఆంజనేయస్వామి, భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలలో భాగంగా జిల్లెడగుంట దేవాలయం శాశ్వత హుండీల ద్వారా 6,32,693 రూపాయల ఆదాయం వచ్చిందని అదేవిధంగా భక్తరపల్లి తాత్కాలిక హుండీల ద్వారా 2,07,410 రూపాయలు కలిపి శాశ్వత హుండీల ద్వారా 10,87,490 రూపాయల ఆదాయం వచ్చిందని ఈఓ నరసింహారాజు తెలిపారు. గత సంవత్సరంలో దేవస్థానాల శాశ్వత హుండీల ద్వారా 21,01652 ఆదాయం వచ్చిందని,కానీ ప్రస్తుత సంవత్సరంలో రెండు దేవస్థానాలు శాశ్వత హుండీల ద్వారా 21,64,958 రూపాయల ఆదాయం వచ్చిందని గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం శాశ్వత హుండీల ద్వారా 63,306 రూపాయల అదనపు ఆదాయం వచ్చిందని ఈవో నరసింహారాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నరసే గౌడ, కార్య నిర్వహణాధికారి నరసింహ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ నరసే గౌడ్, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ అక్కిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లేడుగుంట, భక్తరపల్లి గ్రామస్తులు, ఆలయ అర్చకులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ- వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు

**నార్పల మేజర్ న్యూస్** నార్పల మండలంలోని బొందలవాడ గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సొంత నిధులతో వెంకట్ వకుల ఫౌండేషన్ ఆలం వెంకట నరసానాయుడు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.



## ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలకు ఏఐవైఎఫ్ మద్దతు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలకు ఏఐవైఎఫ్ మద్దతు తెలుపుతుందని ఆ సమైక్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోషకుమార్ తెలియజేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలోసంతోష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ లో ఫార్మసిస్టుల వృత్తి హక్కులు, గౌరవం, భద్రత గత కొన్నేళ్లుగా తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రాబోయే ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు 2025 లో నిజమైన మార్పు తీసుకురా గల ఏకైక బృందం ఏపీ ఫార్మా జేఏసీ (ఏపీ ఫార్మా జేఏసీ) మాత్రమే దక్కిందన్నారు . అందుకే అఖిల భారతీయ యువజన సమైక్య ప్యానెల్కు పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఫార్మసిస్టుల హక్కుల కోసం, వృత్తి గౌరవం కోసం, పారదర్శక పరిపాలన కోసం,ఏపీ ఫార్మా జేఏసీ ప్యానెల్ను గెలిపించాలని అని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోట్రేష్, నగర అధ్యక్షుడు కార్యదర్శి ఎం ఆనంద్, ఎస్ శ్రీనివాసులు, నగర నాయకులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## అమాయకుల భూమిని కాజేయాలని చూస్తున్న రియల్ ఎస్టేటర్లు

### బాధిత రైతులు రెవెన్యూ అధికారులను న్యాయం చేయమని ప్రాధేయపడినప్పటికీ స్పందించని అధికారులు

### అమాయకులు నిరక్షరాస్యులైన రైతులను కోర్టుకు వెళ్లి చూసుకోండి అంటున్న అధికారులు





**పరిగి మేజర్ న్యూస్ బీ శ్రీ సత్యసాయి జిల్లా:** పరిగి మండలం శీగపల్లి గ్రామానికి చెందిన 8 కుటుంబాలు 41 మంది 8 కుటుంబాలు వ్యవసాయం, వ్యవసాయ కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నారు. తమ తాతగారైన బోయ వన్నంపల్లి హనుమంతప్ప ఇదే గ్రామానికి చెందిన ఉప్పర హనుమంతప్ప అలియాస్ కుంటేప్ప ఇద్దరూ కలిసి సమాన భాగాలతో 1932లో డాక్యుమెంట్ నెంబర్ 570తో సర్వే నంబర్లు 171-2లో 11.72 ఎకరాలు, 172లో 26.38 ఎకరాల సాగు భూమిని వెంకోబరావు గారి ఎస్ వి భీమరావు నుంచి కొనుగోలు చేశారు. అయితే మొదటి భాగస్తుడైన ఉప్పర హనుమంతప్ప అలియాస్ కుంటేప్ప వారసులైయిన ఓబన్న, నరసింహప్ప 1967లో డాక్యుమెంట్ నెంబర్ 2467తో సర్వే నంబర్ 171-2పైకి 6.86 ఎకరాలు, 172లో 1/4వ వంతు మంచినీళ్ళ ఎం. లక్ష్మయ్యకు తమకు తెలియకుండా అక్రమ రిజిస్ట్రేషన్ చేయించరని ఆ భూమికి ఎలాంటి సంబంధం లేని నేలబొట్ల రామకోటయ్య శర్మ తమ భూమిపై ఓ.యస్. నంబర్ 294/1977తో ఉప్పర హనుమంతప్ప అలియాస్ కుంటేప్ప వారసులపై కోర్టుకు వెళ్లి తప్పుడు ఆధారాలను కోర్టుకు చూపి 171-2లో 6.86 ఎకరాలు, 172లో 26.38 ఎకరాలు మొత్తం 33.24 ఎకరాలకు కోర్ట్ ఉత్తర్వులు ఉన్నాయని 1991లో కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రెవెన్యూ అధికారులు 162/83 నంబర్తో సబ్ డివిజన్ చేసి తమకు తెలియకుండా వన్ బి, పాస్ పుస్తకాలు చేశారని తమ తాతల కాలం నుంచి ఇప్పటివరకు ఆ భూమిని బోయ హనుమంతప్ప కుటుంబ సభ్యులే సాగు చేస్తూ జీవిస్తున్నామని జాయింట్ కలెక్టర్ కు, జిల్లా ఎస్పీకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 172 పరిష్కారం అయ్యేవరకు 173 లో ఎలాంటి కార్యకలాపాలు చేయకూడదని ఫిర్యాదులు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు డాక్యుమెంట్లను పరిశీలించకుండా రియల్ ఎస్టేటర్ల వైపే మాట్లాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వంగలపల్లికి చెందిన శంకర్ రెడ్డి, బీచిగానిపల్లి మాజీ సర్పంచ్ అంజినప్ప, లక్ష్మిరెడ్డి ఇతరులు కమిషన్లకు కక్కుతిపడి తమ భూమిని పారిశ్రామికవేత్తలకు అక్రమ రిజిస్ట్రేషన్ లతో విక్రయించడం జరిగిందని తమ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ పరిశీలించి తమ భూమిని ఇప్పించాల్సిందిగా కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించడమే కాక తమ భూమిని వదలకపోతే రౌడీలను పెట్టించి హద్దులు వేయిస్తామని రైతులకు హెచ్చరికలు జారీ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు. కోర్టుకు తప్పుడు సమాచారమిచ్చి ఉత్తర్వులు జారీ చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించిన మాలదారులు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని లక్ష్యం పల్లి గ్రామంలో ని అయ్యప్ప స్వామి దేవాలయం నందు మాలదారులు, భక్తాదులు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలదారులు స్వామి వారిని పుష్పాలతో సుగంధ ద్రవ్యాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాత్రికి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హరికృష్ణ రెడ్డి పుల్లారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు సౌకర్యం కల్పించాలి: శ్రీనివాస నగర్ వాసులు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :-** స్థానిక పట్టణంలోని శ్రీనివాస నగర్ ప్రాంతంలో నెలకొన్న రోడ్డు, సదుపాయ సమస్యలను పరిష్కరించేందుకు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున కాలనీలో సందర్శించారు. మంగళవారం సాయి శ్రీనివాస్ నగర్ ప్రాంతాన్ని వారు పర్యటించి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.ప్రజలు రహమత్ పూర్ సర్కిల్ నుండి సాయి శ్రీనివాస్ నగర్ వరకు ఉన్న రహదారి సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు వారు తెలిపారు. పాఠశాల అపార్ట్మెంట్ సమీపంలో ఉన్న రోడ్డు స్తంభింపుల కారణంగా ప్రమాదాలు ఎక్కువైపోతున్నాయి అన్నారు. వీధిలో రాకపోకల సంఖ్య పెరిగి, రహదారి కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని నగర్ వాసుల పేర్కొన్నారు.ఇప్పటికే మాస్టర్ ప్లాన్లో ఉన్న 40 అడుగుల రోడ్డు పునరుద్ధరింపుకు వారు సిఫారసు చేశారు. అదేవిధంగా, కాలనీ వీధుల్లో పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపర్చడం అవసరం ఉన్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్, కమిషనర్లు తమ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోగలమని ప్రజల తో అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను వ్యక్తం చేశారు.



### అమరావతి తెదేపా కేంద్ర కార్యాలయంలోనే పార్టీ శిక్షణ తరగతులలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఇటీవల రెండు రోజులు పాటు ఆయా మండల కన్వీనర్లకు, ప్రధాన కార్యదర్శులకు విజయవాడలోనే కేంద్ర కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించిన నేపథ్యంలో నిర్వహించిన నేపథ్యంలో డి. హీరేహాళ్ మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి శిక్షణ తరగతులలో భాగంగా మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, శిక్షణ ఇచ్చినట్లు పార్టీ కన్వీనర్ తెలిపారు.. మండల ప్రధాన కార్యదర్శి అంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ఐ పార్సీపల్లి టిడిపి బిల్లే ప్రభాకర్

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు మాల ధరించిన వారికి ఐ పార్సీపల్లి టిడిపి బిల్లే ప్రభాకర్ ఆయన తరపున అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దానముల కెల్లా అన్నదానం గొప్పది, మనం తిన్నది మట్టిపాలు పరులు తిన్నది మన పాలు అని గురుస్వాములు తెలియజేశారు. అయ్యప్ప స్వాములు, ఆలయ గురు స్వాములు వీరి కుటుంబ సభ్యులకు దేవాలయం తరపున ధన్యవాదములు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకుంటున్నామన్నారు.



## మీ ఫ్లెక్సీ ల పిచ్చితో ప్రజలు ప్రాణాలు కోల్పోతే బాధ్యత ఎవరిది?

### బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న కమిషనర్

### నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 09:** నగరంలో టీడీపీ నేతలు విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని దీనికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బాధ్యత వహిస్తారా? లేక కమిషనర్ బాధ్యత వహిస్తారా అని నగర మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వల్ల సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తులు గాయపడ్డారని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. నగరంలో ప్రధాన రహదారులతోపాటు చిన్న చిన్న వీధుల్లోనే కాకుండా ప్రమాదకరంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలపై కూడా టీడీపీ నేతలు విచ్చలవిడిగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని ఆయన విమర్శించారు. అదే విధంగా వ్యాపార సంస్థలు, కుల సంఘాల నేతలతోపాటు అనేక మంది ఒకటి రెండు చోట్ల అనుమతులు తీసుకుని వందలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని అనధికార ఫ్లెక్సీల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని తనతోపాటు తమ పాలక వర్గం అనేక మార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని,కలెక్టర్ కూడా వీటిని ఆదేశించినా పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ,నగర పాలక సంస్థ ఆదాయానికి గండి కొడుతూ రద్దీ ప్రదేశాలలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు నగరంలో పర్యటించే సమయంలో కమిషనర్ కు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎందరో కమిషనర్ లు పని చేశారని ప్రజా సమస్యలపై వ్యక్తిగతంగా, ఫోన్ ద్వారా తాను కానీ కార్పొరేటర్లు కానీ తీసుకువెళ్తే వాటిని పరిష్కరించి తిరిగి పని అయ్యిందని చెప్పేవారని కానీ ప్రస్తుత కమిషనర్ కేవలం ఎమ్మెల్యే చెప్పిన వాటికి మాత్రమే తల ఊపుతున్నాడు తప్పా ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.అదే విధంగా నగర పాలక సంస్థ ను భ్రష్టు పట్టించారని,అన్ని విభాగాల్లో అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అసలు కమిషనర్ ఉన్నారా ఉంటే నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై తాము ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,ఇషాక్,వైసీపీ నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్లా వీధికి సీసీ రోడ్డు వేయడం మరిచారా?

### నరకం ఇక్కడే కనపడుతుంది

### మోటార్ సైకిల్ మోరి ఎక్కిందంటే పడాల్సిందే

### పంచాయతీ అధికారులు పట్టించుకోండి



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని ముల్లా వీధి సీసీ రోడ్డు దాదాపుగా 15 సంవత్సరాల క్రితం వేసినది రోడ్డంతా సిసి రోడ్డు చీలిపోయింది, దీనికి తోడు ఎత్తయిన మోరి దీన్ని ఇది చెప్పినా వాహనదారులు గాని నడుచుకుంటూ పోయేవాళ్ళు గాని ప్రయాణించారంటే ఎవరైనా కిందకి పడాల్సిందే. ఎత్తు పల్లాల రోడ్డుపై ప్రయాణం చేయలేకపోతున్నామని వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పట్టణంలో ముల్లా వారి వీధి ఓంశాంతి మందిరం వద్ద గల రోడ్డు అధ్వానంగా ఉండడంతో అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాహనదారులు వాపోయారు. ఈ రహదారిలో రెండు చోట్ల మురికి కాలువ ఉండడంతో ఆ మూరికి కాలువ పై చాలా ఎత్తుగా వంతెనలు నిర్మించడంతో వాహనదారులు వాటిని ఎక్కి దిగేటప్పుడు ప్రమాదానికి గురి అవుతున్నారని ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ప్రయాణించాలంటే నరకప్రాయంగా ఉందన్నారు. కార్ల కింద భాగం తక్కువ ఎత్తులో ఉండి కార్లకు ఎత్తుగా ఉండే మోరీలు తగలడం వల్ల పెద్ద ఎత్తున కార్లకు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పెద్ద వర్షాలు వస్తే అటు ఇటు ఎక్కువ ఎత్తులో మోరీలు వేయడం వల్ల నీళ్లు నిలబడి ప్రయాణికుల ప్రయాణం ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేకమంది ప్రయాణికులు ఇక్కడ పడి దెబ్బలు తగిలించుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డు పరిస్థితిని పట్టించుకోని మోరికి సమాంతరంగా నూతన సిసి రోడ్డు వేయాలని ఆ కాలనీవాసులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.